ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



## పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -155 | పేజీలు - 8 | వెల - 03/- | మంగళవారం 9 సెప్టెంబర్ 2025


# క్యాన్సర్ కు వ్యాక్సిన్

**వైద్య రంగంలో సంచలనం.. క్యాన్సర్‌ను ఎదుర్కొనే టీకాను అభివృద్ధి చేసిన రష్యా**

- ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీ ఆధారంగా
- 'ఎంటర్‌మిక్స్' టీకా తయారీ
- క్యాన్సర్ కణితుల పెరుగుదలను 80 శాతం వరకు తగ్గించినట్టు వెల్లడి
- తొలుత పెద్దప్రేగు క్యాన్సర్‌పై ప్రధానంగా దృష్టి
- మెదడు, చర్మ క్యాన్సర్లకు కూడా టీకాలపై పరిశోధనలు

**సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్): -**
ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారి చికిత్సలో సరికొత్త ఆశలు రేకెత్తిస్తూ రష్యా శాస్త్రవేత్తలు కీలక ముందడుగు వేశారు. క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు ఒక సరికొత్త వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశామని, అది ప్రస్తుతం వాడుకకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. రష్యాకు చెందిన ఫెడరల్ మెడికల్ అండ్ బయోలాజికల్ ఏజెన్సీ (ఎఫ్ఎంబీఏ) ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. మిగతాది 2లో...




# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్



- ఎన్‌డిఏ అభ్యర్థిగా రాధాకృష్ణన్..
- ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి
- ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం
- సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్
- సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..వెంటనే ఫలితం ప్రకటన

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్): -**
జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు.

# భారత్ ఫస్ట్ మా నినాదం



- ఎన్డీఏ కూటమి అభ్యర్థికే మా ఓటు
- కూటమిలో ఉంటూ ఇతరకు ఓటెలా వేస్తాం
- ఉపరాష్ట్రపతి అయినా..మరే ఎన్నికైనా ఒకే నిర్ణయం
- హిందీ నేర్చుకోవడంలో తప్పులేదు...
- విద్యార్థులు ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చు
- ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ లో మంత్రి లోకేశ్

అమరావతి **సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్): -**
తమ పార్టీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి ఎల్లప్పుడూ మద్దతు చేస్తుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కి తమ మద్దతు ఉంటుందన్నారు. టీడీపీ ఎన్డీఏలో చేరిందని, మేము ఈ కూటమికి నిబద్ధతతో మిగతాది 2లో...

# ఎపిలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు

**టిటిడి ఇవోగా మరోమారు అశోక్ కుమార్ సింఘాల్**

**జిఎడి కార్యదర్శిగా శ్యామలారావు నియామకం**

అమరావతి **సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్): -**
ఆంధ్రప్రదేశ్‌లో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావును బదిలీ చేసింది. ఆయన స్థానంలో టీటీడీ ఈఓగా సింఘాల్‌ను నియమించారు. గతంలోను సింఘాల్ టిటిడి ఇవోగా పనిచేశారు. మరోమారు ఆయనకు అవకాశం ఇవ్వడం గమనార్హం. ఇకపోతే శ్యామలరావును సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా నియమించారు. గవర్నర్ ప్రత్యేక కార్యదర్శిగా అనంత్‌రామ్‌ను బదిలీ చేశారు. రెవెన్యూశాఖ (ఎండోమెంట్) కార్యదర్శిగా ఎం.హరిజవహర్‌లాల్‌ను నియమించారు. ఆ స్థానంలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వాడ్రేవు వినయ్ చంద్‌ను రిలీవ్ చేసింది.అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండేను నియమించింది. మైనార్టీ, సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్‌ను బదిలీ చేసింది. ఫ్యాక్టరీస్, బాయిలర్స్ అండ్ ఇన్సురెన్స్, మెడికల్ సర్వీసెస్ కార్యదర్శిగా



అశోక్ కుమార్ సింఘాల్




ముఖేష్ కుమార్ మీనా

ఎం.వి.శేషగిరి బాబు బదిలీ చేసింది. ఆయనకు లేబర్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.ఇక వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఎంటీ-. కృష్ణబాబును.. రోడ్లు, భవనాలు శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు.
మిగతాది 2లో...

# నేపాల్‌లో రణరంగం..

**సోషల్ మీడియాపై నిషేధంతో హింస, 9 మంది మృతి**



# ఉల్లికి మద్దతు ధర ఇవ్వాలి

- నా కొడుకు రాజకీయాల్లోకి వస్తాడు: వైఎస్ షర్మిల
- కొడుకుతో కలసి ఉల్లి మార్కెట్ సందర్శించిన షర్మిల

కర్నూలు **సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్): -**
అవసరమైనప్పుడు తన కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ-అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తేల్చేశారు. కర్నూల్ ఉల్లి మార్కెట్ సందర్శించిన సందర్భంలో షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. క్వింటా ఉల్లి రూ.600 ధర కూడా పలకడం లేదన్న షర్మిల.. గతం సంవత్సరం క్వింటా ఉల్లి రూ. 4500 ఉందని చెప్పారు. మిగతాది 2లో...




# రాష్ట్రంలో యూరియా సమస్యకు చెక్

**నడ్డాతో మాట్లాడిన సిఎం చంద్రబాబు**

**ఉల్లిని సకాలంలో కొనేగోలు చేయాలని ఆదేశం**

**అధికారులతో సమీక్షించిన చంద్రబాబు**

అమరావతి **సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్): -**
రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మొత్తం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు- అధికారులు ఆయనకు వివరించారు. యూరియా సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, ఆర్టీజీఎస్, తురకపాలెంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతున్నట్లు- అధికారులు సీఎంకు తెలిపారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి నడ్డాతో సీఎం చంద్రబాబు మాట్లాడారుమిగతాది 2లో...



# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

**గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపనలో సిఎం రేవంత్**

- ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం
- ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు
- మూసీ ప్రక్షాళనన చేపట్టి తీరుతాం
- మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం

హైదరాబాద్ **సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్): -**
హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు- సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మిగతాది 2లో...




# కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా?

- పార్టీ నిర్ణయంమేరకే కవిత సస్పెన్షన్
- అందరితో చర్చించిన తరవాతే కెసిఆర్ నిర్ణయం
- మీడియా సమావేశంలో కెటిఆర్ విమరంశలు



# క్యాన్సర్ కు వ్యాక్సిన్

(మొదటి పేజీ తరువాయి)

'ఎంటర్‌మిక్స్' అని పేరు పెట్టిన ఈ వ్యాక్సిన్‌పై ఏళ్ల తరబడి పరిశోధనలు నిర్వహించినట్టు ఎఫ్ఎంబీఏ అధిపతి వెరోనికా స్కోర్ట్సోవా తెలిపారు. మూడేళ్ల పాటు జరిపిన ప్రీ-క్లినికల్ ప్రయోగాల్లో ఈ టీకా అద్భుతమైన ఫలితాలను ఇచ్చినట్టు ఆమె వివరించారు. ఈ వ్యాక్సిన్ అత్యంత సురక్షితమని, ఎంతో సమర్థవంతంగా పనిచేసిందని చెప్పారు. కొన్ని రకాల క్యాన్సర్లలో కణితుల పెరుగుదలను 60 శాతం నుంచి 80 శాతం వరకు తగ్గించిందని, ప్రయోగాలకు గురైన జీవుల మనుగడ రేటు కూడా గణనీయంగా మెరుగుపడిందని ఆమె పేర్కొన్నారు.కరోనా మహమ్మారి సమయంలో కొన్ని వ్యాక్సిన్లలో ఉపయోగించిన ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీనే ఈ క్యాన్సర్ టీకాలోనూ వినియోగించడం గమనార్హం. ఈ టెక్నాలజీ ద్వారా శరీరంలోని కణాలకు క్యాన్సర్ కణాలపై దాడి చేసేలా రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపించే ప్రోటీన్లను తయారు చేసేలా శిక్షణ ఇస్తారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్‌ను తొలుత పెద్దప్రేగు క్యాన్సర్ చికిత్స కోసం అందుబాటులోకి తీసుకురానున్నారు. దీనితో పాటు వేగంగా వ్యాపించే మెదడు క్యాన్సర్ (గ్లియోబ్లాస్టోమా), కంటి క్యాన్సర్ సహా కొన్ని రకాల చర్మ క్యాన్సర్లకు (మెలనోమా) కూడా వ్యాక్సిన్లను అభివృద్ధి చేసే పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.

# కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా?

హైదరాబాద్, సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్): -

మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితోఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు, సంతోష్‌లను టార్గెట్ చేస్తూ.. ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్‌లు పక్కన ఉంటారు కానీ తెలంగాణ గురించి, కెటిఆర్ గురించి ఆలోచించే వ్యక్తులు కాదని కెటిఆర్‌కు సూచించారు. వాళ్లను పక్కనపెడితే పార్టీ బతుకుతుందని, తన తండ్రి పేరు నిలబడుతుందని ఆమె అన్నారు. అయితే తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్‌ను కవిత గురించి ప్రశ్నించారు. దీనికి ఆయన కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించిన తర్వాత అధినేత నిర్ణయం తీసుకున్నారని.. ఇంకా ఆ విషయంలో స్పందించడానికి ఏమీ లేదని చెప్పారు. దీంతో పాటు- ఉప రాష్ట్రపతి ఎన్నికలకు కూడా తమ పార్టీ దూరంగా ఉంటుందని కెటిఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టే సిబిఐకి కాళేశ్వరం కేసు అప్పగించారని కెటిఆర్ తెలిపారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఏమీ తేల్చలేదని కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసినందుకు ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. కొండపోచమ్మ నుంచి గ్రావిటీ- ద్వారానే గండిపేటకు నీరు వస్తుందని, మూసి ప్రాజెక్టులో విడతల వారి దోపిడి జరుగుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి ఎన్నికల తర్వాత ఉచిత మంచినీటి పథకాన్ని ఎత్తి వేస్తారని ఎద్దేవా చేశారు. యూరియా ఇచ్చిన వారికి ఓట్లు- వేస్తామని చెప్పామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఇద్దరు మంచివారని కెటిఆర్ తెలియజేశారు. కానీ వారు కాంగ్రెస్ బిజెపి తరపున పోటీ- చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ రైతులను వేధింపులకు గురిచేస్తున్నాయని అన్నారు. నోటా లేదు కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో చేరానని కడియం శ్రీహరి కూడా చెప్పారని.. ఇంకా విచారణ ఏముంది? అని వారితో సిఎం సమావేశం పెట్టడం ద్వారా ఏం సందేశం ఇస్తున్నారని కెటిఆర్ ప్రశ్నించారు.

# ఉల్లికి మద్దతు ధర ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

మార్క్ ఫెడ్ ద్వారా రూ. 1200 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం చెప్తోందని.. అయితే రైతులు ఆరు వందలకే ఎందుకు అమ్ముకుంటున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. క్వింటా ఉల్లి రూ. 1200 లకు ఏ ఒక్క రైతు నుంచి కొనుగోలు చేయడం లేదని షర్మిల అన్నారు. ప్రభుత్వం క్వింటా ఉల్లి 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నంకు పాల్పడిన ఇద్దరు ఉల్లి రైతులపై కేసులు పెట్టారని షర్మిల ఎద్దేవా చేశారు. ఇలా ఉండగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్న షర్మిల, తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి సైతం రాజకీయ రంగంలోకి ప్రవేశించనున్నట్లు- ప్రకటించారు. ఈ ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ముఖ్యంగా వైసీపీ పార్టీ మీద ఈ ప్రకటన ప్రభావం బాగానే చూపుతోంది. ఈ ఉదయం కర్నూల్‌లోని ఉల్లి మార్కెట్‌ను షర్మిల తన కుమారుడు రాజారెడ్డితో కలిసి సందర్శించారు. పర్యటనకు ముందు రాజారెడ్డి తన అమ్మమ్మ వైఎస్ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. ఇది రాజకీయ ప్రవేశానికి సంకేతంగా కనిపిస్తోంది.

# ఎపిలో భారీగాఐఎఎస్‌ల బదిలీలు

(మొదటి పేజీ తరువాయి)

అలాగే పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు శాఖకు స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆరోగ్య శాఖ కార్యదర్శిగా సౌరవ్ గౌర్‌ను బదిలీ చేశారు. ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేష్ కుమార్ మీనాను నియమించారు. ఆయనకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే ఢిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌ను బదిలీ చేశారు. ఐఏఎస్‌ల బదిలీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు గత కొన్ని రోజులుగా తీవ్ర కసరత్తు చేశారు. బాగా పని చేసిన వారిని ప్రోత్సహించేలా నిర్ణయం తీసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. ఈ మేరకు తితిదే ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# రాష్ట్రంలో యూరియా సమస్యకు చెక్

(మొదటి పేజీ తరువాయి) కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం కోరారు. అందుకు నడ్డా సానుకూలంగా స్పందించారు. కేంద్రమంత్రి జేపీ నడ్డాకు చంద్రబాబు నాయుడు ఫోన్ చేశారు.. రాష్ట్రంలో యూరియా సరఫరాపై సమీక్ష నిర్వహించిన సీఎం.. సమావేశం మధ్యలోనే జేపీ నడ్డాకు ఫోన చేశారు.. కాకినాడ తీరానికి వచ్చే నౌకలో 7 వేగన్లు.. ఏపీకి కేటాయించాలని కోరారు.. దీనిపై సానుకూలంగా స్పందించారట నడ్డా.. ఇక, దీంతో, రాష్ట్రానికి 17,293 మెట్రిక్ టన్నుల యూరియాను కాకినాడ పోర్టులో దిగుమతికి జీవో జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రంలో అత్యవసరంగా యూరియా కోసం ఎదురు చూస్తున్న జిల్లాలకు యుద్ధప్రాతిపదికన యూరియాను పంపాలని అధికారులను ఆదేశించారు మంత్రి అచ్చెన్నాయుడు.. రైతులకు ఎక్కడా యూరియా సమస్య లేకుండా చూడాలని స్పష్టం చేశారు..ఇక, రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వ ఉందని మంత్రి అచ్చెన్నాయుడికి తెలిపారు అధికారులు.. యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అచ్చెన్నాయుడు.. ఎరువుల కేటాయింపు అంశంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో ఫోన్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడటం వలనే రాష్ట్రానికి యూరియా కేటాయింపు జరిగిందన్నారు.. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి రైతులకు ఎరువులపై భరోసా ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.. మరోవైపు, రబీ సీజన్ కు కేంద్రం 9.3 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను రాష్ట్రానికి కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు మంత్రి అచ్చెన్నాయుడు.రబీ సీజన్‌లో యూరియా పంపిణీకి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని సీఎం అన్నారు. క్షేత్ర స్థాయికి వెళ్లి ఎరువులపై రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లు, మద్దతు ధరపై సమీక్ష నిర్వహించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర రూ.1,200కు తగ్గకుండా చూడాలని స్పష్టం చేశారు. ఒకవేళ తగ్గితే.. మిగిలిన డబ్బును ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. అరకు కాఫీకి సోకిన కాయ తొలుచు తెగులుపై చంద్రబాబు ఆరా తీశారు. ఇతర ప్రాంతాలకు సోకకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తురకపాలెం గ్రామ ఆరోగ్య పరిస్థితిపై నిత్యం సమీక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# భారత్ ఫస్ట్ మా నినాదం

(మొదటి పేజీ తరువాయి)

మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు.ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ 2025కు ఆంధ్రప్రదేశ్ మంత్రి, యువ నేత నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిగిన కీలక ప్రశ్నలకు లోకేష్ స్పష్టమైన సమాధానం చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్డీఏ అభ్యర్థిని మేము సపోర్ట్ చేస్తామని అన్నారు. సరైన సమయం, సరైన స్థలం, సరైన నాయకత్వం అన్నీ కలిస్తేనే గొప్ప మార్పు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అది ఉపరాష్ట్రపతి ఎన్నికలైనా, ఇతర ఎన్నికలైనా మా స్టాండ్ క్లియర్‌గా ఎన్డీఏ అభ్యర్థికే ఉన్నట్లు- తెలిపారు. ఎన్డీఏ మొదట తమ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత, తన ఎంపీలతో కలిసి ఢిల్లీలో సీపీ రాధాకృష్ణన్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు- లోకేష్ గుర్తు చేశారు. కానీ ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరుని తర్వాత ప్రకటించిందని అన్నారు. అప్పటికే టీడీపీ మద్దతు సీపీఆర్‌కు ప్రకటించినట్లు- చెప్పారు. మేము సీపీఆర్‌కి సపోర్ట్ చేస్తున్నామని వాళ్లకు తెలుసు. అయినా, వాళ్లు కావాలనే పొలిటికల్ గేమ్ ఆడుతున్నారని, అలాంటి రాజకీయాలకు మేము లొంగమని లోకేష్ స్పష్టం చేశారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వ్యక్తి. తెలుగు వ్యక్తికి మీరు ప్రాధాన్యత ఇస్తారా లేదా జాతీయ రాజకీయాలా అని అడిగినప్పుడు, లోకేష్ టీడీపీ స్లోగన్.. భారత్ ఫస్ట్ అని పేర్కొన్నారు. మా ఎజెండా




భారత్ ఫస్ట్. ఇది చాలా క్లియర్. దేశాన్ని ముందుండి నడిపించే నాయకత్వానికి మేము సపోర్ట్ చేస్తామన్నారు. మోదీ నాయకత్వానికి 100 శాతం మద్దతు ఇస్తామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల వల్ల మా ఫోకస్ మారదని లోకేష్ స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాల్లోకి వస్తారా అని ప్రశ్నించినప్పుడు..లోకేష్ చంద్రబాబు నాయుడు లక్ష్యాన్ని వివరించారు. చంద్రబాబు రెండు కళ్లూ ఆంధ్రప్రదేశ్‌పైనే ఉన్నాయని, ఆయన లక్ష్యం ఒకటే. ఆంధ్రప్రదేశ్‌ని నంబర్ వన్ రాష్ట్రంగా మార్చడం. ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. మేము గల్లీ లీడర్స్, ఢిల్లీ లీడర్స్ కాదన్నారు. మాకు గల్లీ పొలిటిక్స్ ఇష్టం. మా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా గోల్ అని రూమర్స్‌కి ఫుల్‌స్టాప్ పెట్టారు. 2029 ఎన్నికల వరకు మేము ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇస్తామన్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని నారా లోకేశ్ సమర్థించారు. నూతన జాతీయ విద్యావిధానంలో మూడు భాషలు నేర్చుకోవాలని చెబుతున్నప్పటికీ ఎక్కడా హిందీ తప్పనిసరి అని చెప్పలేదని అన్నారు. 'నేను దిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిశాను. మాతృభాషలో బోధనపై దృష్టిపెట్టాలని ఆయన స్పష్టంగా చెప్పారు. ఒక భారతీయుడిగా మాతృభాష ప్రాధాన్యం నాకు తెలుసు. అలాగే హిందీ నేర్చుకోవడం ఎంత ముఖ్యమో తెలుసు' అని వ్యాఖ్యానించారు. తన సొంత అనుభవాన్ని లోకేశ్ వివరిస్తూ తాను కూడా మూడు భాషలు నేర్చుకున్నానని వెల్లడించారు. 'నేను మూడు భాషలు నేర్చుకున్న విద్యార్థిని. నా కుమారుడు కూడా అదే పని చేస్తున్నారు. ఇవాళ పిల్లలు ఐదు భాషలు నేర్చుకుంటున్నారు. జర్మన్, జపనీస్ ఇలా ఎన్నో భాషలు ఉన్నాయి. అవి నేర్చుకుంటే ఆ దేశాల్లో పని చేయడానికి వీలవుతుందని వివరించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా దక్షిణాది భాషలు నేర్చుకోవాలా? అని ప్రశ్నించగా 'ఎందుకు నేర్చుకోకూడదు? ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో ఒడియా, తమిళ్, కన్నడ మాధ్యమాల్లో బోధించమని ఆదేశాలు జారీ చేస్తున్నాం. పిల్లలు తాము కోరుకునే భాష నేర్చుకోవాలి. రాజకీయ నిర్ణయాల ఆధారంగా అది జరగకూడదు' అని పేర్కొన్నారు.

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు.అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు- భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు- లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ- చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉభయసభల్లో ఎన్డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు- మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగ నున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు- రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు- వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనడు 516 ఓట్లు- సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు- వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు- వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు- సాధించారు. ఈసారి ఎన్డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు- సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు- పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు- చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు- వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా.

# నేపాల్‌లో రణరంగం...

## సోషల్ మీడియాపై నిషేధంతో హింస, 9 మంది మృతి

సోషల్ మీడియా వేదికలపై ప్రభుత్వం విధించిన నిషేధం నేపాల్‌ను రణరంగంగా మార్చింది. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. రాజధాని ఖాట్మండులో సోమవారం జరిగిన నిరసనల సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో 42 మందికి పైగా గాయపడటంతో దేశవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ సహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను నిషేధిస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా 'హమి నేపాల్' అనే సంస్థ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు సోమవారం ఉదయం ఖాట్మండులోని మైతిఘర్ వద్ద సమావేశమయ్యారు. "సోషల్ మీడియాను కాదు, అవినీతిని మూసేయండి," "మా భావప్రకటనా స్వేచ్ఛను హరించవద్దు" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాతీయ జెండాలు చేతబూని, జాతీయ గీతం ఆలపిస్తూ పార్లమెంట్ భవనం వైపు భారీ ర్యాలీగా కదిలారు.

ఆందోళనకారులు పార్లమెంట్ భవనాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బారికేడ్లను దాటుకుని లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించిన నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు మొదట టియర్ గ్యాస్, వాటర్ కాననన్లను ప్రయోగించారు. అయినప్పటికీ ఆందోళనకారులు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో న్యూ బానేశ్వర్ ప్రాంతం దద్దరిల్లింది. కాల్పుల్లో గాయపడిన వారిని సమీపంలోని సివిల్, ఎవరెస్ట్ ఆసుపత్రులకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 9 మంది మరణించినట్లు సివిల్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోహన్ చంద్ర రేగ్మి ధ్రువీకరించారు.

# క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ - పీజీఆర్ఎస్‌కి అనూహ్య స్పందన.. 34 అర్జీలు స్వీకరణ**

**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 8(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు నగర పాలక సంస్థలోని అన్ని విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ప్రజల నుండి 34 అర్జీలు రావడంతో, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్. జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇన్‌చార్జ్ ఎస్.ఈ. శేషసాయి, ఆర్.ఓ. జునైద్, టిపిఆర్ఓ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



**వచ్చిన విన్నపాల్లో కొన్ని..**
1. నగరంలో రాత్రి వేళల్లో చేపడుతున్న పారిశుద్ధ్య పనుల్లో మహిళా కార్మికుల భద్రత, రవాణా, కుటుంబ బాధ్యతల దృష్ట్యా మహిళా కార్మికులకు మినహాయింపు ఇవ్వాలని, కార్మికులందరికీ పనిముట్లు అందించాలనీ జనవాహిని పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే. శ్రీనివాసులు కోరారు. 2. 45వ వార్డు ప్రేమ్‌నగర్‌లో సిసి రహదారి నిర్మించాలని స్థానిక కార్పొరేటర్ బి. మాణిక్యమ్మ వినతి సమర్పించారు.
3. హొసన్న మందిరం నుండి మల్లారెడ్డి వెంచర్ వెళ్ళే మార్గంలో పిచ్చి మొక్కలను తొలగించి, బీటీ రోడ్డు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని స్థానికుడు నారాయణస్వామి కోరారు.
4. సంతోష్‌నగర్ నేమ్‌బోర్డ్ వద్ద వాల్ ఫిట్టర్లను మరమ్మత్తు చేసి, రక్షణార్థం గ్రిల్ ఏర్పాటు చేయాలని సంతోష్‌నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ కార్యదర్శి టి. రంగయ్య కోరారు. 5. బుధవారం పేట హిందూ స్మశాన వాటికలో ముళ్ళకంపలు తొలగించాలని సిపిఎం పార్టీ ప్రతినిధులు రాజశేఖర్, మద్దిలేటి, పద్మావతి తదితరులు విన్నవించారు.
6. విజయలక్ష్మి నగర్, గీత ముఖర్జీ నగర్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని స్థానికులు రమేష్, ఇశ్రాయేలు, సుధాకర్, శ్రీనివాసులు కోరారు.
7. డాక్టర్స్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ధర్మరాజు, శ్రీనివాసులు కోరారు.

# నన్నూరు గ్రామంలో ఇచ్చిన ఇంటి స్థలాలకు నెంబర్లు వేసి లబ్ధిదారులకు స్థలాలు చూపించాలి







**ఓర్వకల్లు ప్రతినిధి,, సెప్టెంబర్ 8,,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం ఓర్వకల్లు తాసిల్దార్ కార్యాలయం ముందు సి పి యం పార్టీ ఆధ్వర్యంలో నన్నూరు గ్రామంలో గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి స్థలాల లబ్ధిదారులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టి తాసిల్దార్ విద్యాసాగర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ దర్ణా కార్యక్రమానికి సి పి యం పార్టీ శాఖా కార్యదర్శి ఎస్ మధుసూదన్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ గౌస్ దేశాయ్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ఇంటిస్థలాలు లేని పేదలకు ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇచ్చారని అయితే ప్లాట్లకు నెంబర్లు వేయకుండా లబ్ధిదారులకు స్థలాలు చూపించకుండా పేదలను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేకసార్లు మండల రెవెన్యూ అధికారులకు తాసిల్దార్ కి విన్నవించినా ఫలితం లేదని విమర్శించారు దానికి తోడు గత రెండు మూడు నెలల క్రితం ఇంటి పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులకు రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారని ఏడు రోజుల్లోపు మీరు మీ వద్ద ఉన్న అర్హతలను ఆధార్ రేషన్ కార్డు ఇవ్వాలని చెప్పారని దాంతో లబ్ధిదారులందరూ తాసిల్దార్ కి అర్జీ పెట్టుకున్నారని కానీ రెండు మూడు నెలలైనా ఇంతవరకు ఎటువంటి నిర్ధారణ చేయకుండా ఇంటి ప్లాట్లకు నెంబర్లు వేయకుండా పేదల స్థలాలను చూపించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు, ఇప్పటికైనా తాసిల్దార్స్పందించి తక్షణమే ప్లాట్లకు నంబర్లు వేయవలసిందిగా లబ్ధిదారులకు స్థలాలు చూపించవలసిందిగా కోరడం జరిగింది తాసిల్దార్ విద్యాసాగర్ స్పందించి నెల నర్ర లోపు ఇంటి స్థలాల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు టి మల్లేష్ మండల నాయకులు రామకృష్ణ ఆకుల, మధు, రామాంజనేయులు, రాము శివకుమార్, హరి ఇంటి స్థలాల లబ్ధిదారులు లాల్ బి ఈశ్వరమ్మ, రెజినాభి ,మద్దమ్మ ,రజియాబి, హుస్సేన్, శ్రీనివాసులు, వాయిజ్ బాషా తదితరులు పాల్గొన్నారు

# నేత్రదానంతో కళ్ళు లేని వారి చీకటి జీవితానికి వెలుగు నివ్వండి

**:-డాక్టర్ ఎ.రాయుడు(సిహెచ్సి, ఎస్ఓ)**

**ఆత్మకూరు సెప్టెంబర్-8 రిపబ్లిక్ న్యూస్:-**
నేత్రదానం చేసి కళ్ళు లేని వారి చీకటి జీవితాలకు వెలుగును ప్రసాదించాలని సిహెచ్సి డాక్టర్- ఏ.రాయుడు దాతలకుపిలుపునిచ్చారు. సోమవారము ఆత్మకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో, నంద్యాల జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో నేత్రదాన పక్షోత్సవాల ముగింపు సమావేశంలో వైద్యశాల సిబ్బందిని ఉద్దేశించి డాక్టర్ ఏ.రాయుడు మాట్లాడుతూ ప్రతిఒక్కరు నేత్రదానం చేయాలని తెలిపారు. నేత్రదానం అంటే మరణాంతరం కళ్ళను దానం చేయడమని దీని ద్వారా అందత్వముతో బాధపడుతున్న వారికి తిరిగి దృష్టిని ఇచ్చిన వారవుతారని అన్నారు. అనంతరము కంటి వైద్యాధికారి- పి.షేక్షావలి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. నేత్రదానం గురించి ముందుగానే కుటుంబ సభ్యులకు తెలియజేయాలని ఆలా తెలియజేయడం వలన నేత్రదానం చేసిన వ్యక్తి చనిపోయినచో సమాచారాన్ని ప్రభుత్వ ఐ బ్యాంకు సిబ్బందికి తెలియజేస్తారన్నారు. ఐ బ్యాంకు సిబ్బంది 6 గంటల సమయంలోపు వచ్చి చనిపోయిన వ్యక్తి నుండి కార్నియాని సేకరిస్తారని తెలిపారు. ఎవరైనా నేత్రాలు అవసరం ఉన్నచో "ఐ"బ్యాంకులో ముందస్తూ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. అలా దరఖాస్తు చేసుకున్న వారికి, మొదట ప్రాధాన్యత ఇస్తారని, వారికి ఉచితంగా కళ్ళను ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ సూపరేంటెండ్ డాక్టర్ హనీఫ్, వైద్యులు కవిత, లక్ష్మీ ప్రసన్న, మస్తాన్ వలి, నర్సింగ్ ఆఫీసర్స్, మరియు ల్యాబ్టెక్నీసిన్స్, రేడియోగ్రాఫర్ జూనియర్ అసిస్టెంట్ జిడీఏ, శానిటేషన్ వర్కర్స్, తదితర హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలి

**జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను



నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు... అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు... పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు...
సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 11, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 4, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, విద్యా శాఖ, డి ఆర్ డి ఏ పిడి, ఏపిఐఐసి జెడ్ఎం ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు ఆగ్రహం



**చౌడేపల్లి సెప్టెంబర్ 8 రిపబ్లిక్ న్యూస్ :** అన్నదాత కడుపుకోత పంట పండించి యూరియా వేయడానికి నానా కష్టాలు పడుతున్న రైతన్న ను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్ ఉన్న విధముగా కాకుండా అరాకొరాగా సరఫరా ఉండటంతో ఒక్కొక్క రైతు సేవాకేంద్రాలలో 150 ప్యాకెట్లు వచ్చాయని, రైతులకు సరిగా అందలేదని రైతులు వాపోయారు. మండలం లోని చారాల, దుర్గసముద్రం,ఆమిణిగుంటలలో రసాబసాగా పంపిణీ జరిగింది, అక్కడక్కడ రైతులు ఉద్యోగస్తుల పై తిరగబడ్డారు. కొన్ని చోట్ల ప్రశాంతం గా పంపిణీ జరిగింది. ఈవిషయం పై మండల వ్యవసాయాధికారిని వివరణ అడుగగా మండలానికి 81 టన్నుల యూరియా



వచ్చిందని,మన మండలం లో సాగుచేసిన హెక్టార్లకు, వచ్చిన స్టాక్ కు సరిపోతుందని,ఐతే తిరిగి మళ్ళీ ఇండెన్ పెడుతున్నామని, త్వరలోనే తెప్పిస్తామని ఆయన తెల్పారు.

# వైసిపి దిగజారుడు రాజకీయం మానుకోవాలి

**-టిడిపి ఇంచార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి**



**మంత్రాలయం, సెప్టెంబర్ 08,(ప్రజా రిపబ్లిక్):**
రాష్ట్రంలో వైసీపీ దిగజారుడు రాజకీయం మానుకోవాలని టిడిపి ఇన్చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మంత్రాలయం నియోజకవర్గం మాధవరం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ హిట్ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తుందంటూ,దిక్కుతోచని స్థితిలో వైసీపీ ఉందని, సీఎం నారా చంద్రబాబు నాయుడు మీద విషం చిమ్మేందుకు ఏమీ లేక..రైతుల పేరుతో డ్రామా ఆడుతూ,ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవడం లేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఖాళీ పురుగుమందు డబ్బాలతో ఉల్లి రైతులంటు ఆత్మహత్య చేసుకుంటున్నామంటూ సెల్ఫీ వీడియో తీసి రైతులను మభ్య పెట్టే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం ఆస్పత్రిలో ఆరోగ్యంగా ఉన్న ఇద్దరు నకిలీ రైతులు మద్యం తాగి ఆస్పత్రి పాలయ్యారని,పురుగులమందు కాదని వైద్యులు తేల్చడంతో దీంతో బయటపడ్డ వైసీపీ సృష్టించిన నకిలీ రైతుల డ్రామా బాగోతం బయటపడిందని అన్నారు. ఆ ఇద్దరు కూడా మాజీ వైసీపీ మార్కెట్ యార్డు డైరెక్టర్ అనుచరులుగా గుర్తించిన వైద్య సిబ్బంది మరియు పోలీస్ శాఖ వారు కూడా వీళ్లపై సరైన చర్యలు తీసుకోవాలన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిది




**ఓర్వకల్లు ప్రతినిధి,, సెప్టెంబర్ 8,,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సోమవారంముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిది అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. ఈ మేరకు నన్నూరు గ్రామానికి చెందిన చాపూరి కుర్వ రామాంజనేయులు అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకు పార్టీ నాయకుల సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 80 వేల రూపాయల చెక్కును పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి బాధితులకు అందించారు.ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి యువనేత నారా లోకేష్ బాబుకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాణ్యం బిసి సెల్ ఉపాధ్యక్షులు తలారి విజేయుడు , విశ్వేశ్వర రెడ్డి సర్కార్ హుస్సేన్ శ్రీపతి బుజ్జప్ప ,కానాల రాంభూపాల్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు పాల్గొన్నారు

# అఖిలభారత ఒడియ రాజుల అన్నదాన సత్రం పాలకవర్గ కమిటీ మెంబర్ డాక్టర్ బత్తుల.సంజీవ రాయుడుపై ఆక్రమితదారుల దాడి అమానుషం



**పాములపాడు సెప్టెంబర్ 8 రిపబ్లిక్ న్యూస్:-**
ఆక్రమితదారులు ఒక ముఠాగా ఏర్పడి శ్రీశైలంలోని, ఈవో కార్యాలయం దగ్గర అఖిలభారత ఒడియా రాజుల నిత్య అన్నదాన సత్రం చైర్మన్- జరిపిటి.రాములు పాలకవర్గం కమిటీ సభ్యుడు పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు గ్రామానికి చెందిన జాతీయ బిసిల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడిపై దాడి చేయడం అమానుషం అని వడ్డెర సంఘం నాయకులు మంజుల. వెంకటస్వామి, వి.వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు మంజుల. వెంకటస్వామి, వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత నెల 29వ తేదీన శ్రీశైల దేవస్థానం పరిపాలన అధికారి(ఈవో) కార్యాలయంలో అన్నదాన సత్రం రికార్డులు ఇచ్చి బయటకు వస్తున్న పాలకవర్గ కమిటీ సభ్యుడు డాక్టర్ బత్తుల సంజీవ రాయుడుపై కార్యాలయం ముందే విద్రోహకర శక్తులు ఏకమై దుర్మార్గంగా, దుర్జనున్న దాడికి పాల్పడడం చాలా బాధాకరమన్నారు. కనుక శ్రీశైలం ఈవో, పోలీసులు విచారణ జరిపి న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం ఒడియా రాజుల నిత్య అన్నదాన సత్రం పాలకవర్గం కమిటీ సభ్యుడు డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు మాట్లాడుతూ ఈ దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి,కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆత్మకూరు డిఎస్పి-ఆర్.రామాంజి నాయక్, శ్రీశైలం సీఐ కి ఫిర్యాదు చేశామన్నారు. భౌతిక దాడులు అభివృద్ధికి, సంక్షేమానికి తీవ్ర ఆటంకాన్ని కలిగిస్తాయని, వడ్డెర్ల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తాయని అన్నారు. అందరు నాయకులు కూడా వడ్డెర కుల రిజర్వేషన్ల కోసం, కార్పొరేషన్ నిధుల కోసం పోరాడితే అభివృద్ధి జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు, వడ్ర సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సభ ఉండాలి

**సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు**

**అర్బన్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కీలక సమావేశం**

**సమావేశంలో పాల్గొన్న కో-ఆర్డినేషన్ సభ్యులు, అబ్జర్వర్లు ఇతర ముఖ్య నాయకులు**

**క్షేత్రస్థాయిలో వైసీపీ కుట్రలను తిప్పికొట్టాలన్న దగ్గుపాటి**



**అనంతపురం (రాంనగర్), సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):**
అర్బన్ నియోజకవర్గ చరిత్రలో నిలిచిపోయే విధంగా సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ ఉండేలా కృషి చేద్దామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, క్లస్టర్లు, ముఖ్యనాయకులతో చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి, కర్నూలు అర్బన్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అప్కాబ్ ఛైర్మెన్ గన్ని వీరాంజనేయులు, అనంతపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు లక్ష్మీనారాయణలతో కలిసి సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని 50డివిజన్లు, నాలుగు పంచాయతీల పరిధిలో జన సమీకరణ గురించి చర్చించారు. ఒక్క అనంతపురం నియోజకవర్గం నుంచే లక్ష మంది వచ్చే ప్రణాళికలు చేసినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు 164మంది ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని.. దీనిని విజయం చేసే బాధ్యత మన మీద ఉందన్నారు. ఇందులో ప్రతి క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జిలదే కీలక పాత్ర ఉంటుందన్నారు. ఎక్కడ ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఈ రెండు రోజులు జనం మధ్యనే ఉంటూ..సభకు వచ్చే విధంగా చూడాలన్నారు. ఎక్కడా నిర్లక్ష్యం కనిపించకూడదన్నారు. మరోవైపు క్షేత్ర స్థాయిలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారానికి తెర దించాల్సిన బాధ్యతగా మన మీదనే ఉందన్నారు. ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని.. క్షేత్రస్థాయిలో దీనిని తిప్పికొట్టాలన్నారు. లక్ష మంది మన టార్గెట్ అని.. అంతకు మించి జనం వచ్చేలా చూసి నియోజకవర్గంలో టీడీపీ బలాన్ని చూపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

# యూరియా సకాలంలో పంపిణీ చేయాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్...



**గుత్తి సెప్టెంబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గుత్తి మండల్ పార్టీ ఆధ్వర్యంలో రైతులందరికీ సకాలంలో ఎరువులు సప్లై చేయాలని గుత్తి ఎమ్మార్వో ఆఫీస్ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో ఉన్నటువంటి రైతులందరికీ ఈ సీజన్ కి సంబంధించి ఎరువులు యూరియా అయితే నేమి ఇతరత్రా మందులైతేనేమి సకాలంలో ఆదుకొని రైతుకు నష్టం లేకుండా చూడాలని సిపిఐ డిమాండ్ మరి యూరియా లేదని రైతుల ఒకపక్క ఇబ్బందులు పడుతుంటే మరొక పక్క దళారులు ఫర్టిలైజర్స్ వ్యాపారస్తులు ఇబ్బంది పెడుతున్నారు 260 రూపాయలు ప్రభుత్వం యూరియా అమ్మమని చెప్తుంటే మరోపక్క బ్లాక్ మార్కెట్లో ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల కంటే 100 నుంచి 50 రూపాయలు ఎక్కువ తీసుకోవడం జరుగుతుంది తిరగమని ఇచ్చిన ప్రభుత్వ అధికారులు దాడులు చేసి కొన్ని దుకాణాలు సీజ్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి జిల్లాలో మరి ఇవన్నీ కూడా గుర్తుపెట్టుకుని ప్రభుత్వం ఈరోజే ఎరువులను ఈ రాష్ట్రంలో విడుదల చేసింది మరి మన అనంతపూర్ జిల్లా కి 871 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చినట్లు ఇదంతా కూడా ప్రభుత్వం నిర్ణయించిన రేట్లు ఆర్డిఓ ఎంఆర్ఓ పర్యవేక్షణలో పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు కూడా తెలుస్తుంది ఏది ఏమైనా ఈ దళారుల నుండి రైతులు కాపాడి ఎకరాకు 200 కేజీలు రైతుకు ఐదు బస్తాలు పంపిణీ చేయాలని సిపిఐగా డిమాండ్ చేస్తున్నది. మరి ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీ రాందాస్ పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ సహాయ కార్యదర్శి నజీర్ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంకట్రాముడు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట నాయక్ మండల నాయకులు మధుసూదన్ రావు సీనియర్ నాయకులు డానియల్ గోపాల్ షఫీ,వెంకటేష్,నాయకులు పాల్గొనడం జరిగింది

## రైతాంగానికి యూరియా అందించి...
## ఉల్లి ,టమాటా పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి: సిపిఐ..



**నందికొట్కూరు సెప్టెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్):**
నందికొట్కూరు మండలంలో ఎరువుల కొనులుగోలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని, బ్లాక్ మార్కెటింగ్ ను అరికట్టి,ఎరువులను ముఖ్యంగా యూరియా సక్రమ సరఫరాకు తగిన చర్యలు చేపట్టాలని అలాగే మండలంలో రైతులు పండించిన ఉల్లి, టమాటా పంటకు గిట్టుబాటు ధర కల్పించి,రైతులను ఆదుకోవాలని సీపీఐ నాయకులు రఘురాం మూర్తి ,శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం నాడు తహశీల్దారు కార్యాలయం లో తహశీల్దారు శ్రీనివాసులు గారికి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రైవేట్ ఫెర్టిలైజర్ దుకాణాల నిర్వాహకులు యూరియా కావాలంటే అవసరంలేని కొన్ని ఎరువులను అంటగట్టి అదనపు భారాలు రైతులపై మోపుతున్నారని వివరించారు అంతేకాకుండా యూరియా లేదు,నానో ఏరియా, నానో డీఏపీ తీసుకెళ్లమని చెబుతుండటంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని యూరియా,డీఏపీ ఎరువులు అందక రైతులు రోడ్డెక్కే పరిస్థితి దాపురించిందని,ఇది చాలా బాధాకరమని వారు అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏపీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రజితమ్మ ,సిపిఐ నాయకులు సురేష్,రంగ తదితరులు ఉన్నారు.

## కుప్పం జగనన్న కాలనీలో లక్ష్మమ్మ ఇంటికి కరెంటు
### 11వ కస్టర్, ఇంచార్జ్, కన్నన్



**కుప్పం, రిపబ్లిక్,న్యూస్,సెప్టెంబర్ 8:**
కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీలో నివసిస్తున్న లక్ష్మమ్మ గత రెండు సంవత్సరాలుగా ఇంటికి కరెంటు కనెక్షన్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కరెంటు కనెక్షన్ కొరకు చెల్లించవలసిన రుసుమును చెల్లించలేక ఆమె చీకటిలో జీవించాల్సి వచ్చింది. ఈ విషయాన్ని స్థానిక టీడీపీ నాయకులు గమనించి, 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన, రెస్కో అధికారులతో మాట్లాడి, లక్ష్మమ్మ తరపున కనెక్షన్ రుసుము చెల్లించారు. అనంతరం కొత్త విద్యుత్ మీటరును ఏర్పాటు చేసి, 9వ వార్డు బూత్ ఇన్చార్జి గని, విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి లక్ష్మమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా కన్నన్ మాట్లాడుతూ సామాన్య ప్రజల ఇబ్బందులను గుర్తించి, వారి సమస్యలను పరిష్కరించడం మనందరి బాధ్యత. లక్ష్మమ్మ ఇంటికి విద్యుత్ కనెక్షన్ కల్పించడం పట్ల సంతృప్తిగా ఉంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయాన్ని కొనసాగిస్తాం అని తెలిపారు. లక్ష్మమ్మ సహాయం చేసిన 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ కు, స్థానిక నాయకులకు, విద్యుత్ శాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# డంపింగ్ యార్డ్ లో బయోమైనింగ్ పనుల్ని ఆకస్మికంగా తనిఖీ

## డంపింగ్ యార్డ్ స్థానంలో అద్భుతమైన పార్కును ఏర్పాటు చేస్తాం.. మంత్రి నారాయణ
### 30 ఏళ్ల డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపిస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం (కార్పొరేషన్), సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో చెత్త పన్ను వేసి, 85 లక్షల టన్నులు చెత్త పెట్టి పోయారని.. వైసీపీపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ విమర్శలు చేశారు. అనంతపురం డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయోమైనింగ్ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ లతో కలిసి ఈ పనులను పరిశీలించారు. రోజుకి ఎంత చెత్త తరలిస్తున్నారు.. ఇప్పటివరకు ఎంత పూర్తైంది, మిగిలిన వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారన్నది మంత్రి నారాయణ ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నిన్నటి వరకు 78 వేల టన్నుల చెత్తను క్లియర్ చేశారని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దీనిని తరలిస్తున్నట్లు చెప్పారు. ఈ డంపింగ్ యార్డ్ స్థానంలో పార్క్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి అడిగారని.. కచ్చితంగా ఇక్కడ ఒక అద్భుతమైన పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి.. కలెక్టర్ ఇతర అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో అమృత్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కింద కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు వచ్చినప్పటికీ దానిని రాష్ట్ర ప్రభుత్వం తరపున నిధులు ఇవ్వకుండా అభివృద్ధికి ఆటంకంగా మార్చారన్నారు. ప్రస్తుతం ఈ రెండు ప్రాజెక్టుల కింద పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యం కింద నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు పెట్టి.. ఖజానా ఖాళీ చేసి వెళ్లినా.. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి సూపర్ హిట్ చేశామన్నారు. మిగిలిన హామీలు కూడా కొద్ది రోజుల్లోనే అమలు చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్తను పూర్తిగా తరలిస్తున్నట్లు చెప్పారు. వైసిపి ప్రభుత్వం లో రెండు లక్షల టన్నుల మేర చెత్త ఉంటే.. దానిని తరలించామని రికార్డుల్లో చూపి డబ్బులు కాజేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారాయణ చొరవతో ఇక్కడ బయో మైనింగ్ పనులు మొదలు పెట్టమన్నారు. ప్రస్తుతం నాలుగు మిషన్లతో పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే 60 శాతం చెత్త తరలించినట్లు చెప్పారు. 85 లక్షల టన్నుల చెత్తను అక్టోబర్ 2 నాటికి తరలించి డంపింగ్ యార్డ్ స్థానంలో పార్కు తీసుకొస్తామన్నారు. నగర ప్రజలకు ఇంత మంచి చేస్తున్న మంత్రి నారాయణకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పేరుకుపోయిన చెత్తను తరలిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం మంత్రి నారాయణ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఇప్పటికే 90 శాతం చెత్తను ప్రాసెస్ చేసి సాలిడ్ వేస్ట్ ను సిమెంట్ ఫ్యాక్టరీలు ఇతర వాటికి తరలిస్తున్నట్లు చెప్పారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ కింద రాష్ట్రంలో ఆరు వెస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లను తీసుకొస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా క్లస్టర్ల పరిధిలో ఎక్కడా చెత్త లేకుండా చేసి దేశంలోనే ఏపీని రోల్ మోడల్ గా నిలబెడుతామన్నారు. రాష్ట్రంలో ప్రతి పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మారుస్తామని వారు స్పష్టం చేశారు.

# తొలిసారి ఎమ్మెల్యే అయినా..
# పరిణితితో వ్యవహరిస్తున్న దగ్గుపాటి

**రాష్ట్ర స్థాయి కార్యక్రమం కావటంతో ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రతిష్టాత్మకం**
**5 రోజులుగా రాత్రింబవళ్లు సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ ఏర్పాట్లలో బిజీ బిజీ**
**ఓవైపు సభ నిర్వహణ..**
**ఇంకోవైపు మంత్రుల పర్యటనలు**
**కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుంటూ..**
**సొంత నియోజకవర్గంలో జన సమీకరణ**



**అనంతపురం (సంక్షేమం), సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):**
కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న భారీ బహిరంగసభ. మూడున్నర లక్షల మంది జనం హాజరయ్యే సభ. సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయని దేశానికి తెలిసేలా చెప్పబోతున్న సభ. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో పాటు 164మంది ఎమ్మెల్యేలు 23 మంది ఎంపీలు, ఎమ్మెల్సీలు ఒక వేదికపై కనిపించే సభ. అంతటి ప్రతిష్టాత్మకమైన సభ నిర్వహణ బాధ్యతలు కొత్తగా ఎమ్మెల్యే అయిన వ్యక్తి తన భుజస్కందాల మీద వేసుకున్నారు. అనంతపురంలో ఈనెల 10న జరగబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభను దిగ్విజయం చేసేందుకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇంత పెద్ద సభను గతంలో ఎప్పుడూ నిర్వహించలేదు. పార్టీ, ప్రభుత్వ అండదండలు ఉన్నా.. ఒక కొత్త ఎమ్మెల్యే ఇది డీల్ చేయడం అంటే ఆషామాషీ విషయం కాదు. కానీ ఎమ్మెల్యే దగ్గుపాటి మాత్రం ఎంతో పరిణితితో వ్యవహరిస్తూ ఈ సభ ఏర్పాట్లను చేస్తున్నారు. గత ఐదు రోజులుగా ఆయన రాత్రింబవళ్లు ఈ సభ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ముఖ్యమంత్రి సహా ఇంత మంది సభకు రానుండటంతో ఓ వైపు ప్రభుత్వ అధికారులు, పోలీసులతో సమన్వయం చేసుకుంటున్నారు. ఇక ఎన్డీఏ పక్షాలను కలుపుకుని ఈ సభను నిర్వహించాల్సి ఉంది. అందుకే బీజేపీ, జనసేన పార్టీ నాయకులకు ప్రాధాన్యం తగ్గకుండా వారి భాగస్వామ్యం చేసుకుంటున్నారు. ఇటు ఈ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఏకంగా 10మందికి పైగా మంత్రులు జిల్లాలోనే మకాం వేశారు. వీరందరితో ఎప్పటికప్పుడు కోఆర్డినేషన్ చేసుకుంటూ.. సభ ఏర్పాట్లను చూస్తున్నారు. అంతే కాకుండా మంత్రులు ఆతిథ్యాలు ఇతర వాటి బాధ్యతలు కూడా ఆయన మీదనే ఉన్నాయి. ఇలాంటి వాటిన్నింటినీ చూసుకుంటూనే తన సొంత నియోజకవర్గంలో జన సమీకరణ పై కూడా దగ్గుపాటి ప్రసాద్ సీరియస్ గా ఫోకస్ చేశారు. లక్ష మంది తగ్గకుండా అర్బన్ నుంచి ఉండేలా ప్రణాళికలు చేసుకుంటూ పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు.



గత ఐదు రోజుల్లో ఆయన కనీసం రోజు రెండు మూడు గంటలు కూడా నిద్రించడం లేదు. అర్ధరాత్రి వేళ కూడా ఒక్కరే వచ్చి సభ ఏర్పాట్లను చూస్తున్నారు. ఈనెల 10న సభకు వచ్చే వారికి వసతి ఇతర వాటిని కూడా ఆయన దగ్గరుండి చూస్తున్నారు. ఏదేమైనా ఈ సభ నిర్వహణ ఎమ్మెల్యే దగ్గుపాటికి ఛాలెంజింగ్ మారింది. ఆయన కూడా ఎక్కడా తగ్గకుండా ఎంతో పరిణితితో ముందుకు సాగుతున్నారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ కోసం విస్తృతమైన ఏర్పాట్లు
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



**అనంతపురం(రాంనగర్), సెప్టెంబర్ 08 ,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుర పాల్గొనే సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో సోమవారం నగరంలోని అనంతపురం - బెంగుళూరు జాతీయ రహదారిలో టాటా మోటార్స్ ఎదురుగానున్న స్థలంలో ఏర్పాటు చేస్తున్న రెండు హెలిప్యాడ్ లలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, సీఎం సెక్యూరిటీ అధికారులు తదితరులు పరిశీలించారు. అనంతరం శ్రీనగర్ కాలనీలో ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్ వద్ద నిర్వహించే సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, సీఎం సెక్యూరిటీ అధికారులు పరిశీలించారు.
ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , పలువురు మంత్రులు, శాసన మండలి,శాసన సభ్యులు, డైరెక్టర్లు, తదితర ప్రజా ప్రతినిధులు ఈనెల 10వ తేదీన నగరంలో నిర్వహించే సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో పాల్గొనేందుకు వస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీతో కలిసి ముందస్తు ఏర్పాట్ల, సెక్యూరిటీ పరిశీలన చేస్తున్నామన్నారు. హెలిప్యాడ్, ప్రధాన వేదిక, ముఖ్యమంత్రి వెళ్లే రూట్లను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కోసం చాలా విస్తృతమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఇందుకు సంబంధించి మూమెంట్ ప్లాన్, ట్రాఫిక్, అనంతపురం నగర ప్రజలకు ఇవ్వాల్సిన సూచనలు రేపు ఇస్తామన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు తాను ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఎవరికీ ఇబ్బంది లేకుండా సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అన్ని రకాల ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం నుంచి చేయడం జరిగిందని పేర్కొన్నారు. పోలీస్ నుంచి డిజీ వస్తున్నారని, వివిధ ఐపీఎస్ అధికారులు, సీనియర్ అధికారులు అందరూ సెక్యూరిటీ ప్రణాళికను తయారు చేయడం జరిగిందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజలు సురక్షితంగా ఇక్కడికి చేరుకోవడం, కార్యక్రమాన్ని చూసుకొని వారు సురక్షితంగా తిరిగి వెళ్లాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమం నిర్వహించే రోజు చుట్టుపక్కల ఉన్న ప్రజలు పోలీసు వారు ఇస్తున్న ట్రాఫిక్ మూమెంట్, డైవర్షన్ ప్లాన్ ని ఒకసారి గమనించాలని, దాని ప్రకారం ప్రణాళిక వేసుకోవాలన్నారు. జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్, పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ కూడా ఇస్తామని, ఎవరు ఎక్కడైనా ఇబ్బందులు ఎదుర్కొంటే దయచేసి మాకు ఫోన్ చేయాలన్నారు. ప్రభుత్వాసుపత్రులు చుట్టుపక్కల ఉన్నవి, యధావిధిగా పనిచేస్తాయని, ఇందుకు సిబ్బందిని కూడా పెట్టడం జరిగిందని, అప్రమత్తంగా కూడా పనిచేస్తారని, అంబులెన్సులు ఏర్పాటు, ఆసుపత్రికి వెళ్లి వచ్చే దారులు ఎక్కడ కూడా ఇబ్బంది ఉండదని తెలిపారు. అంతకుముందు డిప్యూటీ సీఎం హెలిప్యాడ్ వద్ద కాంపౌండ్ తొలగించి బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద ఉన్న వైర్లు తొలగించాలని, జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మంగళవారం కాన్వాయ్ రిహార్సల్స్, ట్రయల్ ల్యాండింగ్ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అహుడా ఛైర్మన్ టి.సి.వరుణ్, డీఎఫ్ఓ విగ్నేష్ అప్పావు, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఈఈ రాజగోపాల్, డిఈ కాటమయ్య, డిపిఓ నాగరాజునాయుడు, సర్వే ఎడి రూప్ల నాయక్, తహసీల్దార్లు హరికుమార్, మహబూబ్ భాష, మండల సర్వేయర్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య చికిత్స శిబిరం
### - ఉచిత కంటి వైద్య చికిత్స శిబిరం వాల్ పోస్టర్ ఆవిష్కరించిన, చెన్నూరు పట్టణ సీఐ పాలినేని దేవేందర్ రావు




**చెన్నూర్, సెప్టెంబర్ 08. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 22 సెప్టెంబర్ 2025 సోమవారం రోజున ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, ఉచిత కంటి వైద్య శిబిరం, స్థలం సాయిరాం ఫంక్షన్ హాల్, మంగళి బజార్, చెరువు కట్ట దగ్గర, చెన్నూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించబడును, కావున ఉచిత కంటి వైద్య చికిత్స శిబిరం వాల్ పోస్టర్ ని చెన్నూరు పట్టణ సిఐ దేవేందర్ రావు ఆవిష్కరించి, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రక్త దాన శిబిరం, ఉచిత కంటి శిభిరాలు, పాఠశాలలో విద్యార్థులకి నోటుబుక్స్, పెన్స్, పెన్సిల్స్ పంపిణి, వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చెన్నూర్ లయన్స్ క్లబ్ చేస్తుందని కొనియాడారు, అందుకు లయన్స్ క్లబ్ సభ్యులందరినీ సీఐ అభినందించారు. ఈ నెల 22 న సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఉందని, కంటి చూపుతో బాధపడుతున్న, కంటి సమస్యలు ఉన్నవారు. చెన్నూరు మండలం మరియు పరిసర ప్రాంత ప్రజలు కంటి వైద్య చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు పట్టణ ఎస్సై సుబ్బారావు, జోన్ చైర్ పర్సన్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి, కార్యదర్శి లయన్ సొడం శ్రీనివాస్, కోశాధికారి, లయన్ నిమ్మల సాగర్, ఐ క్యాంప్ చైర్పర్సన్ లయన్ కట్ట సదానంద, కో చైర్ పర్సన్ లయన్ కుంభం మల్లికార్జున్ రెడ్డి, లయన్ బెల్లంపల్లి నాగరాజు, లయన్ జక్కుల సత్యనారాయణ, లయన్ కాప్ప ప్రతాప్ సింగ్, ఎన్నం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా కొరత లేదు : కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)**



జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని, అత్యంత పారదర్శకంగా రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈ ఖరీఫ్‌లో వరి సాగు విస్తీర్ణం పెరగడం, వర్షాలు సమృద్ధిగా కురవడం వల్ల ఒక్కసారిగా యూరియా డిమాండ్ పెరిగిందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం సమయానికి యూరియా అందజేస్తోందని వివరించారు. రైతులు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే), పాక్స్‌లలో ఎరువులు లభ్యత గురించి తెలుసుకోవచ్చని, అదనంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ 91549 70454 ద్వారా కూడా సమాచారం పొంద వచ్చని సూచించారు. క్యూల్లో నిలబడి ఎరువులు పొందు తున్న రైతుల ఫోటోలు ఆధారంగా సోషల్ మీడియాలో కొంతమంది వదంతులు ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మ వద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రాకృతిక సేద్యం, సేంద్రియ ఎరువుల స్టాళ్లను సందర్శిం చారు. రైతులతో మాట్లాడి సాగు పద్ధతులపై చర్చించారు. ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించే ప్రాకృతిక సేద్యం పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## డా.విజయకుమార్ కుటుంబానికి ఎమ్మెల్యే తాతయ్య పరామర్శ





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, సెప్టెంబర్8 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్డులో జగ్గయ్యపేట పట్టణానికి చెందిన డా.సామల విజయకుమార్ (RMP) దశదిన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.విజయకుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)**



సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్టంగా అమలు చేసి, కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్ను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం తో భవిష్యత్తులో మానవ మనుగడకే ప్రమాదం ఏర్పడు తుందని హెచ్చరించారు. ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, స్పూన్లు, ట్రేలు, ఆహ్వాన కార్డులు, 120 మైక్రాన్ల లోపు ప్లాస్టిక్, పివిసి బ్యానర్లు మొదలైన వాటిపై నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని సూచించారు. ఉల్లంఘించినవారిపై జరిమా నాలు విధించాలని, ప్రత్యామ్నా యంగా నార, గుడ్డ, పేపర్ వస్తువుల వాడకంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే, ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల తీవ్రమైన కాలుష్యం, ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని కలెక్టర్ హెచ్చరించారు. ఒక్క విజయవాడలోనే సంవత్సరానికి 700 టన్నులకుపైగా ఈ-వేస్ట్ ఉత్పత్తి అవుతోందని తెలిపారు. స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ-వేస్ట్ సేకరణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారు లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి కలెక్టర్ లక్ష్మీశ

### పీజీఆర్ఎస్ అర్జీలపై ప్రత్యేక దృష్టి -జిల్లాస్థాయిలో 119 అర్జీలు స్వీకరణ

**విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్8 (రిపబ్లిక్ న్యూస్)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం ఆయన జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియతో కలిసి పీజీఆర్ఎస్ అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 119 అర్జీలు అందాయి. శాఖల వారీగా అర్జీలు:పోలీస్ శాఖ - 24..రెవెన్యూ - 18..విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ - 18..డీఆర్‌డీఏ - 8..ప్రతిభావంతులు - 7..పంచాయతీరాజ్ - 7..విద్యాశాఖ - 5 ..పౌర సరఫరాలు - 4..వైద్యం - 3..రిజిస్ట్రేషన్ ..డ.. స్టాంప్స్ - 3..డీసీవో -.. 2, మార్కెటింగ్ -.. 2, సాంఘిక సంక్షేమం -.. 2, సర్వే -.. 2, రవాణా - 2 ..వ్యవసాయం, విద్యుత్, ఏపీఐఐసీ, ఆర్టీసీ, డ్వామా, ఎండోమెంట్స్, కార్మిక, మైనారిటీ, సాంకేతిక విద్య, కాలుష్య నియంత్రణ తదితర శాఖలకు ఒక్కో అర్జీ.కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ "ప్రతిరోజూ కొంత సమయాన్ని పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారా నికి కేటాయించి, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయంతో నిర్దిష్ట గడువులోగా సమస్యలు పరిష్కరించాలి" అని సూచించారు.కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్వీ నాంచారారావు, హౌసింగ్ పీడీ రజనీ కుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయం, నిల్వపై కఠిన చర్యలు

### - కలెక్టర్ సూచనలు



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సోమవారం ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన తెలిపారు: ప్రభుత్వ ధరలకు మాత్రమే ఎరువులు విక్రయించాలి.ఎరువుల నిల్వ లేదా అక్రమ విక్రయాలు వలన తగిన చర్యలు తీసుకుంటాం.రైతుల కోసం ఎరువుల దుకాణాల్లో నీడ, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు ఉండాలి.యూరియా వినియోగంపై అవగాహన కల్పించాలి, నానో యూరియా ఫాయిత్ల వివరస్తూ సరియైన ప్రోత్సాహం ఇవ్వాలి.ఎరువుల పంపిణీ, అమ్మకాలు, నిల్వల సమాచారాన్ని క్రమంగా అధికారులు పర్యవేక్షిస్తారు.

## నందిగామలో అన్నా క్యాంటీన్ సందర్శన





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్8 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి రైతు బజార్‌లోని అన్నా క్యాంటీన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "దూర ప్రాంతాల నుండి పనుల కోసం వచ్చిన వారికి అన్నా క్యాంటీన్ ఆకలి తీర్చే అమ్మలాగా తోడ్పడుతోంది. అన్నం పరబ్రహ్మ స్వరూపం, అందువల్ల ఎవరు వృథా చేయకుండా తగినంత మాత్రమే తీసుకోవాలి" అని సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్ పాల్గొన్నారు.

## హాఫీజ్ అబ్దుల్ సమద్ ప్రభుత్వ ఖాజీగా నియామకం






**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్8 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రత్యేక చొరవతో, రాష్ట్ర ప్రభుత్వం హాఫీజ్ అబ్దుల్ సమద్ ను ప్రభుత్వ ఖాజీగా నియమిం చింది. సోమవారం ఉదయం సింగినగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బొండా ఉమా చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, సంఘాల నాయకులు బొండా ఉమా కి కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని,వారి మతపరమైన సంప్రదాయా లు, ఆచారాలను గౌరవించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. అలాగే విద్య, ఉపాధి, సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణ దిశగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు.మత పెద్దలు మాట్లాడుతూ బొండా ఉమా ఎమ్మెల్యే అయిన తర్వాత సెంట్రల్ నియోజకవర్గం లో మైనారిటీలకు గణనీయ మైన సహాయం అందుతోందని, వారి సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని హర్షం వ్యక్తం చేశారు.

## కంచికచర్లలో హిందూ సంఘాల బంద్



**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, సెప్టెంబర్8 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలోని కంచికచర్ల మండలంలో సోమవారం హిందూ సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. పరిటాల గ్రామంలో వినాయక చవితి ఊరేగింపులో హిందువులపై జరిగిన దాడులు, పోలీసుల వైఫల్యాన్ని నిరసిస్తూ ఈ బంద్ చేపట్టారు. ఘటనలో విద్యార్థు లు గాయపడటమే కాకుండా తిరిగి వారిపైనే కేసులు నమోదు చేయడం పట్ల హిందూ సంఘా లు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశాయి.

## మహిళ మెడలో గొలుసు చోరీ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్8 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలో పోస్ట్ ఆఫీస్ ఎదురుగా నిలుచున్న మహిళ మెడలో చైన్ లాక్కుని.పల్సర్ బైక్ పై వెళ్ళిపోయిన గుర్తుతెలియని వ్యక్తులు. గత ఆరు నెలలుగా దొంగతనాలు జరుగుతున్నాయి అంటున్న నందిగామ ప్రజలు.

# హత్య కేసులో ముగ్గురు ముద్దాయిలు అరెస్టు.

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 8)**



కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్. జి ల్లా పోలీసు కార్యాలయంలో నిందితుల వివరాలను మీడియాకి వెల్లడించిన. కర్నూల్ డీఎస్పీ. నేరానికి ఉపయోగించిన కత్తులు , స్కూటీ స్వాధీనం. హత్యకు ప్రధాన కారణం. గొడవలు, మనస్పర్థలు ఏర్పడడం. అరెస్టు కాబడిన ముద్దాయిల వివరాలు. షేక్ ఇర్ఫాన్ సలీం , (30 సం), గనిగల్లి , కర్నూలు టౌన్ షేక్ జాఫీన్ అహ్మద్ ఏ జహంగీర్, (22 సం) ఖడక్ పుర వీధి , కర్నూలు టౌన్. ఎస్ఎండి ఇర్ఫాజ్ (27 సం) మొగల్ పుర వీధి , కర్నూలు టౌన్. ఇమ్రాన్, యూసుఫ్ లు పరారీ లో ఉన్నారు. కర్నూలు ఒకటవ పట్టణం పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు టౌన్, రాధాకృష్ణ థియేటర్ సమీపంలోని మద్దియాన్ కి మసీద్ వద్ద 01.09.2025 వ తేదిన సాయంత్రం సుమారు 7 గంటలకు షేక్ ఇజహార్ అహ్మద్ అనే వ్యక్తి తన తండ్రి షేక్ గౌస్ నిసార్ అహ్మద్ తో పాటు మసీదులో నమాజ్ చేసుకుంటున్నారు. మసీదు నుండి బయటకు రాగానే కర్నూలు టౌన్ గనిగల్లి కి చెందిన ముద్దాయిలైన ఇమ్రాన్ ఇర్ఫాన్ షేక్ జాఫీన్ అహ్మద్ ఏ జహంగీర్ ఎస్. ఎం. డి. ఇర్ఫాజ్ , యూసుఫ్ లు కలసి పాత గొడవలు, మనస్పర్థలు ఏర్పడడంతో షేక్ ఇజహార్ అహ్మద్ ని చంపాలనే ఉద్దేశ్యంతో అతని పై దాడిచేసి కత్తులతో పొడిచి రక్తగాయములు కలిగించారు. షేక్ ఇజహార్ అహ్మద్ ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 8 గంటలకు చనిపోయారు. షేక్ ఇజహార్ అహ్మద్ తండ్రి షేక్ గౌస్ నిసార్ అహ్మద్ ఫిర్యాదు మేరకు కర్నూల్ 1 టౌన్ పోలీస్ లు కేసు నమోదు చేశారు . జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో ఎం. పార్థసారథి సిఐ కర్నూలు 1 టౌన్ పిఎస్, తబరేజ్, సిఐ కోడుమూరు, నాగరాజారావు సిఐ , కర్నూల్ టూ టౌన్ పిఎస్, ఎం తిమ్మారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్వర్లు 1టౌన్ పిఎస్ , కర్నూలు ఒన్ టౌన్ ఎస్సై ఎంఎ ఖాన్ మరియు సిబ్బందిని బృందాలుగా నియమించి ముద్దాయిల కోసం గాలింపు చర్యలను చేపట్టారు. రాబడిన సమాచారం మేరకు కర్నూలు 1 టౌన్ పిఎస్ సిఐ, 08.09.2025 వ తేదీన ఉదయం 11.30 గంటల కాలం అప్పుడు కర్నూలు టౌన్ జొహరాపురం పక్కి మసీద్ వద్ద పై తెలిపిన ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. వారి దగ్గర నుండి నేరానికి ఉపయోగించిన 3 కత్తులను , ఏపీ 21-బీఎం-4139 రిజిస్ట్రేషన్ నంబరు గల %Honda Activa% స్కూటీని ను స్వాధీనము చేసుకున్నారు. కేసును త్వరితగతిన ఛేదించినందుకు కర్నూల్ డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ని , పోలీసు అధికారులను , సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించినారు. ఈ ప్రెస్ మీట్ లో కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ తో పాటు కర్నూలు ఒకటవ పట్టణ సిఐ పార్థసారిధి, పిసిఆర్ సిఐ శివశంకర్, కర్నూలు ఒన్ టౌన్ ఎస్సై తిమ్మారెడ్డి మరియు పోలీసు సిబ్బంది ఉన్నారు.

# విజయోత్సవ సభను విజయవంతం చేయండి

### టౌన్ బ్యాంక్ చైర్మన్ జె ఎల్ మురళీధర్

**అనంతపురం (ప్రతినిధి), సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):**





అనంతపురంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ రాష్ట్రవ్యాప్త సభ బుధవారం జరుగుతున్న నేపథ్యంలో విజయోత్సవ సభను విజయవంతం చేయాలని నవంబర్ చైర్మన్ జేఎల్ మురళీధర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సోమవారం టౌన్ బ్యాంక్ చైర్మన్ తన ఛాంబర్ లో క్లస్టర్ లు, డివిజన్ అధ్యక్షులు, టీడీపి నాయకులతో సమావేశమయ్యారు. కూటమి పార్టీకి సంబంధించిన 164 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు అనంతపురం నగరానికి విచ్చేస్తున్నారు. అందులో భాగంగానే అనంతపురం టౌన్ బ్యాంక్ చైర్మన్ జేఎల్ మురళీధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమానికి మన వంతు బాధ్యతగా కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అయితే దాదాపు 12 వేలకు పైగా జన సమీకరణ చేసి సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభకు తరలించాలని ఆయనం తెలియజేశారు. సూపర్ హిట్ కార్యక్రమం మన ఇంటి కార్యక్రమంగా భావించి విజయవంతం చేయాలని తెలిపారు. జన సమీకరణతో ముందుకు వచ్చి అనంతపురం అర్బన్ పేరును నిలబెట్టాలని సూచించారు. జన సమీకరణ ఏర్పాట్లను టౌన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ పర్యవేక్షణలో జరుగుతున్నాయన్నారు. నగరంలోని క్లస్టర్ ఇన్ ఛార్జ్ సునీల్, మూడవ డివిజన్ అధ్యక్షురాలు వాణి, ఏడవ డివిజన్ అధ్యక్షుడు హేమంత్, ఆరవ డివిజన్ అధ్యక్షుడు సుంకర రమేష్, ముస్లిం మైనార్టీ పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఐ ఎం ఎం భాష, జాకీర్ హుస్సేన్, బీసీ నాయకులు నాగేంద్ర తదితరులు తో చర్చించారు. అనంతరం పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్నటువంటి ప్రమీలమ్మ, సులోచనమ్మ, గంగాదేవి, భారతి, చెన్నప్ప, చంద్రమ్మ, నాగలక్ష్మి, నూర్ జాన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి లు కలిసికట్టుగా పనిచేసి సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తామని తెలియజేశారు. తామంతా ఐక్యమత్యంతో ఎవరి బాధ్యతలను వారు స్వీకరించి జన సమీకరణకు కృషి చేస్తామని కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలను తరలించేందుకు కృషి చేస్తామన్నారు. జన సమీకరణ చేసి సభకు తీసుకొచ్చేందుకు ముందుకు వచ్చిన వారిని చైర్మన్ జేఎల్ మురళీధర్ అభినందించారు. కూటమి ప్రభుత్వం అనంతపురంలో ఏర్పాటుచేసిన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. టౌన్ బ్యాంక్ చైర్మన్ సూచనల మేరకు జన సమీకరణన్ని సేకరించి విజయోత్సవ సభను విజయవంతం చేయడానికి తామంతా కలిసికట్టుగా పనిచేస్తామని టిడిపి నాయకులు, క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు, డివిజన్ అధ్యక్షులు హామీ ఇచ్చారు.

## మెడికల్ కళాశాల విభాగాలను ఆకస్మిక తనిఖీ చేసిన వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ

**అనంతపురం (వైద్యం), సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):**



మెడికల్ కళాశాలలోని అనాటమీ, ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాలను మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయ శ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు. డాక్టర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు, అధ్యాపకేతర సిబ్బంది వివరాలు, వారి హాజరు వివరాలు, వైద్య విద్యార్థుల యొక్క పరిశోధన పత్రాలు, సెమినార్లు, క్లాసుల వివరాలు అన్నింటి పైన క్షుణ్ణంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం జాతీయ వైద్య మండలి నిబంధనల మేరకు అన్ని డిపార్ట్మెంట్లలో రికార్డులను, హాజరు శాతాన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ కి అనుసంధానంగా నిర్వహిస్తుండడం అభినందనీయమని తెలిపారు. అనటమిలోని శవాలను భద్రపరిచే గదిని,అనాటమీ మ్యూజియంను ఫోరెన్సిక్ లాబరేటరీ, మ్యూజియంను చక్కగా అభివృద్ధిపరిచారని అభినందించారు. ప్రిన్సిపాల్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, ఆచార్య డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888




# రాయికల్ ఫిల్టర్ బెల్టు ప్రారంభించబోతున్నాం

## ఇంజనీర్ చందన్ కృష్ణ








**రాయికల్ పట్టణం.సెప్టెంబర్ 8. ( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మండలానికి నీటి కొరత తీవ్రంగా వుంది అని అప్పటి దేవదాయ శాఖ మంత్రి జువ్వడి రత్నాకర్ రావు ఫిల్టర్ బెడ్ సమగ్ర మంచినీటి సరఫరా పథకం ద్వారా ఆరు కోట్ల రూపాయలు మంజూరు చేయించారు ఈ ఫిల్టర్ పెట్టుకో భూపతిపూర్ రామాంజిపేట్ మధ్యలో గల చెరువు నీరు అందుతుందని అందులో నీరు అయిపోతే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కెనాల్ చెరువులోకి వదిలి అటుడిటీని క్రికెట్కు ఉపయోగించగా ఉపయోగించిన పచ్చని పడి మంత్రి జువారి రత్నాకర్ రావు ఆలోచనతో ఈ ప్రాజెక్టు పూర్తి కావాలని రత్నాకర్ రావు పలుమార్లు మంచినీటి సరఫరా పథకం కొరకై రాయికల్ సందర్శి%శీ%చారు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల దాదాపు పది సంవత్సరాలకు పనులు పూర్తి చేసుకుని జనవరి 11 2014లో నీటిని అప్పటి పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ ప్రారంభించారు

అప్పటి అంచనా ప్రకారం ఆరు కోట్లురూపాయలా తో పూర్తాయి రాయికల్ పట్టణానికి నీళ్లు అందించారు కొద్దిరోజుల్లో మిసన్లు చేడిపోయి పని చేయకుండానీటి సరఫరా ఆగిపోయింది

రాయికల్ కాంగ్రెస్ నేతలు మేకల రమేష్ ఏద్దండి భూమారెడ్డి గన్నవరం ప్రభాకర్ బాపురావు నరసయ్య కొయ్యడి మహిపాల్ లు జీవన్ రెడ్డి దృష్టి తీసుకుపోగా పిల్టర్ బెల్ట్ ను సందర్శించి జీవన్ రెడ్డి తన కాంగ్రెస్ బృందంతో పర్యటించి తప్పనిసరి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తొందరలో మళ్లీ పనులు ప్రారంభించే విధంగా చూస్తానని హామీ ఇచ్చాడు

ప్రభుత్వంతో సంబంధిత అధికారులతో మాట్లాడి పది సంవత్సరాల తర్వాత మాజీ మంత్రి జీవన్ రెడ్డి నాలుగు కోట్ల 97 లక్షలు మంజూరితో మళ్లీ పనులు 2024 లో ప్రారంభించారు ఒక రోజుకు 5 మిలియన్ లీటర్ నీళ్లను ఫిల్టర్ చేస్తూ సరఫరా చేస్తుందని ఇంజనీయార్ చ%శీ%దన్ కృష్ణ తెలిపారు ఫిల్టర్ బెడ్ ప్రారంభమైతే రాయికల్ కాకుండా ఇటిక్యాల చెర్ల కొండాపూర్ రామోజీపేట్ భూపతిపూర్ గ్రామాలకు ఈ నీళ్లు అందించవచ్చును ప్రస్తుతానికి భగీరథ నీళ్లు వస్తున్నాయని అది కాకుండా ఫిల్టర్ బెడ్ ప్రారంభమైతే గ్రామాలకు మంచినీళ్లు అందించవచ్చు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టు గురించి స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్టించుకోలేదని ప్రజలు అంటున్నారు ప్రస్తుతం పనులు పూర్తవుతున్నాయని 10 సంవత్సరాల కరెంటు బిల్లు 12 లక్షలు పెండింగ్ ఉందని ప్రభుత్వం డబ్బులు విడుదల చేసే తొందర్లో నీటి విడుదల చేయవచ్చని ఇంజనీర్ చందకృష్ణ తెలిపారు పని తొందరలో పూర్తయ్యే విధంగా చూస్తున్నామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పర్యవేక్షణలో ఈ పనులు నడుస్తున్నాయని తెలిపారు ఏది ఏమైనా ఈ రామోజీపేట భూపతిపూర్ ఇటికల చర్లకొండపూర్ గ్రామాలలో రాయికల్ పట్టణానికి నీళ్లు వస్తాయి మండల కేంద్రమైన రైకల్లో నీరు లేకుండా అన్ని ఇండ్లకు నీరు అందించవచ్చు అని చందన కృష్ణ తెలిపారు

# యూరియా కోసం గందరగోళంగా మారిన చారాల సచివాలయం

## యూ రియా కోసం రైతుల అగచాట్లు











**చౌడేపల్లి ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్08 .**
చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల సచివాలయంలో యూ రియా కోసం రైతులు చాలా ఇబ్బంది పడ్డారు మండల వ్యాప్తంగా రైతులు వరి నాట్లు వేశారు అందులో భాగంగా యూ రి యా కు ప్రాధాన్యత పెరిగింది ఎరువుల దుకాణాల వద్ద యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు సచివాలయం సిబ్బంది 150 బస్తాలు యూరియా మాత్రమే ఇస్తాము మిగిలిన రైతులకు తరువాత ఇస్తాము అని అనడంతో ఇస్తే అందరి రైతులకు యూ రి యా ఇవ్వండి లేదంటే ఎవరికి ఇవ్వకుండా నిలిపేయండి అని రైతులు డిమాండ్ చేయడం జరిగింది చౌడేపల్లె సిఐ మరియు తాసిల్దారు వారు సచివాలయం దగ్గరకు వచ్చి రైతులను సర్దుబాటు చేయడంతో సద్దుమనిగింది బహుజన సమాజ్ పార్టీ పుంగనూరు ఇన్ చార్జ్ వసంతపల్లి సురేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని 06 మండలాల్లో యూరియా కోసం రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు అన్నం పెట్టే రైతు ఈ విధంగా ఇబ్బంది పడడం సమంజసం కాదు కావున ప్రభుత్వం స్పందించి రైతులకు కావలసిన యూ రియాను

# పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి మధ్యంతర బెయిల్ రావడంతో ప్రత్యేక పూజలు






**చౌడేపల్లి సెప్టెంబర్ 8 రిపబ్లిక్ న్యూస్ :**
రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పై తప్పుడు కేసుల నుండి విముక్తి కలగాలి అని లిక్కర్ కేసులో మధ్యంతర బెయిల్ రావడంతో

వైకాపా మండల అధ్యక్షులు నాగభూషణ రెడ్డి ఆధ్వర్యంలో లో నెక్కుంది లో వెలసిన అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో టెంకాయలు కొట్టి ,ప్రత్యేక అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి పెద్దిరెడ్డి, వైయస్సార్ పార్టీ చౌడేపల్లిమండల జడ్పిటీసి దామోదర్ రాజ్, చౌడేపల్లి మండలం ఇంచార్జ్ చెంగారెడ్డి,వైయస్సార్ పార్టీ ఉపా అధ్యక్షులు జంగాలపల్లి వెంకట్రమణ,మాజీ మండల అధ్యక్షులు, మాజీ ఎం. పి. పి. అంజిబాబు, రుక్మిణమ్మ, వెంకటరెడ్డి,మండల ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి యాదవ్,సుధాకర్ రెడ్డి,సర్పంచుల సంఘ అధ్యక్షులు కృష్ణారెడ్డి,పూజా కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సంబంధం లేని తప్పుడు కేసులో 40 రోజులకు పైగా ఆదారాలులేకుండా నిర్బంధించడం సమంజసం కాదు అని ఇది కేవలం కక్షపూరితంగా ఉంది అని అన్నారు ,రాజకీయాలకు అతీతంగా, కులాలు చూడకుండా,మతాలు చూడకుండా అందరికి సహాయం చేసిన గొప్ప మనసున్న వ్యక్తి మా మిథున్ రెడ్డి అని మరి అటువంటి వ్యక్తి కి తొందరగా కేసుల నుండి విముక్తి కలగాలి అని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రవి చంద్రా రెడ్డి, ఎం. పి. టీ. సి తొండా శ్రీరాములు,షఫీ, చిన్నా, పరికిదొన బాబు, డిష్ సూరి, సర్పంచులు ఓబుల్ రెడ్డి, శంషీర్ భాషా,కో ఆప్షన్ మెంబర్ రాజా రెడ్డి , నవీన్ కుమార్ రెడ్డి , హరీష్ రాయల్ , బాగ్యాలత హరి రామబాణం శ్రీనివాసులు చరణ్ రెడ్డి ,ప్రమోద్ రెడ్డి వెంకటరమణ రెడ్డి , షేర్ ఖాన్ , సనాఉల్లా , చాంద్ బాషా , నాగేంద్రా మంజు నాథ్ గోపి , రాంకీ ,హరి,గంగాధర్ హరి,వినోద్,గోవర్ధన్ గణేష్ ,వైకాపానాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి 05 కోట్ల 30 లక్షల నిధుల మంజూరు సందర్భంగా పాలాభిషేకం



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)**
తమ చిరకాల కలను సాకారం చేసేందుకు నిధులు మంజూరు చేసిన ప్రజా పాలకులకు గ్రామ ప్రజల సమక్షంలో పాలాభిషేకం నిర్వహించారు. కలిగోట గ్రామం నుండి లొంక రామన్న తండా వరకు రోడ్డు నిర్మాణానికై 05 కోట్ల 30 లక్షల రూపాయలు మంజూరు అయిన సందర్భంగా కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ దంపతులు మాట్లాడుతూ కలిగొట నుంచి లొంక రామన్న తండాకు రోడ్డు పోతారం మరియు తండా వాసుల చిరకాల కోరిక అని, అట్టి రోడ్డు నిర్మాణానికై 05 కోట్ల 30 లక్షలు రూపాయలు నిధులు మంజూరుకు స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఎనలేని కృషి ద్వారా మంజూరు కావడం జరిగిందన్నారు. ఇట్టి నిధుల మంజూరుకు సుముఖత చూపి తమ చిరకాల కోరికను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు, ఇందుకు ప్రత్యేక చొరవ చూపిన స్థానిక శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల చిత్రపటాలకు గ్రామ ప్రజల సమక్షంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కల్లూరి మల్లేష్ యాదవ్, చీరవేణి రెడ్డి, గొల్లం రమేష్, నాగుల భూమాగంగారం గౌడ్, పాలేపు నారాయణ, ఇంద్రాల రాము, సిరికొండ రాములు, పడకంటి మహేందర్, ఉంబరవేణి మల్లయ్య, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం గందరగోళంగా మారిన చారాల సచివాలయం

## యూ రియా కోసం రైతుల అగచాట్లు

**చౌడేపల్లి ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్08 .** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల సచివాలయంలో యూ రియా కోసం రైతులు చాలా ఇబ్బంది పడ్డారు మండల వ్యాప్తంగా రైతులు వరి నాట్లు వేశారు అందులో భాగంగా యూ రి యా కు ప్రాధాన్యత పెరిగింది ఎరువుల దుకాణాల వద్ద యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు సచివాలయం సిబ్బంది 150 బస్తాలు యూరియా మాత్రమే ఇస్తాము మిగిలిన రైతులకు తరువాత ఇస్తాము అని అనడంతో ఇస్తే అందరి రైతులకు యూ రి యా ఇవ్వండి లేదంటే ఎవరికి ఇవ్వకుండా నిలిపేయండి అని రైతులు డిమాండ్ చేయడం జరిగింది చౌడేపల్లె సిఐ మరియు తాసిల్దారు వారు సచివాలయం దగ్గరకు వచ్చి రైతులను సర్దుబాటు చేయడంతో సద్దుమనిగింది బహుజన సమాజ్ పార్టీ పుంగనూరు ఇన్ చార్జ్ వసంతపల్లి సురేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని 06 మండలాల్లో యూరియా కోసం రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు అన్నం పెట్టే రైతు ఈ విధంగా ఇబ్బంది పడడం సమంజసం కాదు కావున ప్రభుత్వం స్పందించి రైతులకు కావలసిన యూ రియాను అందించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరుకున్నారు

# గోళ్ళముడి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలంగోళ్ళముడి గ్రామంలో సోమవారం రోజున జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యం లో సొసైటీ అధ్యక్షులు గాడిపర్తి శ్రీనివాసరావు సమన్వయంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి పైగా కంటి పరీక్షలు, సాధారణ అనారోగ్యాలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కళ్లజోడులు, మందులు అందజేశారు.గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం పట్ల జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ తొండెపు దశరథ జనార్ధన్ కు గాడిపర్తి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా నందిగామ మండల ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వర రావు (బుజ్జి), బత్తిన రవి, తొర్రగుడిపాడు సర్పంచ్ చెరుకూరి హైమారావు, మాజీ ఎంపీపీ మన్నెం కళావతి, మాగల్లు సొసైటీ ఛైర్మన్ అప్పారావు, గ్రామ నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా స్థలం మాకు ఇప్పించి న్యాయం చేయండి: శెట్టి జయమ్మ

### : కేసులు, వేధింపులు తట్టుకోలేక నా కుమారుడు చనిపోయాడు

### : మా కుటుంబాన్ని ఆదుకోండి : మాకు రక్షణ కల్పించాలని మహిళ ఆవేదన



**నందికొట్కూరు, సెప్టెంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్) :**
మా స్థలం మాకు ఇప్పించాలని, మా కుమారుడిపై, మాపై కేసులు పెట్టి వేధింపులకు గురిచేసినందుకు ఆవేదనకు గురై మా కుమారుడు చనిపోయాడని మా కుటుంబానికి న్యాయం చేయండి అంటూ ఒక మహిళ విలేకరులతో ఆవేధన వ్యక్తం చేసింది... సోమవారం బాధిత మహిళ శెట్టి జయమ్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నందికొట్కూరు మారుతీ నగర్ లో శెట్టి జయమ్మ కు ప్లాట్ నెంబర్ 832 ప్లాట్ గతంలో పట్టా మంజూరు చేశారని ఇదే స్థలంలో 8 సంవత్సరాలు గా నివాసం ఉంటున్నామన్నారు. బతుకుదెరువు కోసం కుటుంబంలో అందరం గుజరీకి వెళ్తామని అయితే పల్లె నాగరాజు అనే వ్యక్తి మా స్థలం తనది అని మమ్మల్ని వేధిస్తున్నారని సదరు మహిళ శెట్టి జయమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. నాగరాజు అనే వ్యక్తి మాపై, మా కుమారులపై తప్పుడు కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేశాడని, ఇది తట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురై నా కుమారుడు గుండెపోటు తో చనిపోయాడన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మా స్థలం మాకు ఇప్పించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు..

# పలు భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన



**మల్లాపూర్ సెప్టెంబరు9 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి, పాత దాంరాజ్ పల్లి గ్రామ పంచాయతీలకు రెండింటికి కలిపి నలబై లక్షల రూపాయలు, మరియు కుస్తాపూర్ గ్రామ జడ్పీ హైస్కూల్ కిచెన్ షెడ్డు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మొత్తం నలబై ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి మరియు కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు గారికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి గారు పలు భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బద్దం నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ హన్మంతు, మైదా శీను, మామిడాల గంగాధర్,మహిపాల్ మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమ ద్రోహి చంద్రబాబు...

### ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు ఊడిగం చేసేందుకే ఆ ఉత్తర్వులు..

### విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే.. ఆందోళనలు తీవ్రతరం చేస్తాం...

### ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి హెచ్చరిక




**అనంతపురం (ఎడ్యుకేషన్), సెప్టెంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):**
విద్యార్థి ఉద్యమాల ద్వారా రాజకీయ అరంగ్రేటం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు అదే విద్యార్థి ఉద్యమాలను అణిచివేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వడంతో ఆయన విద్యార్థి ఉద్యమ ద్రోహిగా నిలిచిపోయారని ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి అన్నారు. సోమవారం అనంతపురం క్లాక్ టవర్ వద్దనున్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద విద్యారంగ సమస్యలపై ప్లకార్డులతో పృథ్వి ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పృథ్వి మాట్లాడుతూ... గత రెండు నెలల క్రితం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న వ్యవహారాలు బయటకు రాకుండా ఉండేవిధంగా పరోక్షంగా విద్యార్థి నాయకులను విద్యాసంస్థల్లోకి అనుమతించకూడదని ఇచ్చిన ఉత్తర్వులు తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో తీవ్రతరంగా ఉన్న నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపకుండా.. విజయోత్సవ సభలు నిర్వహించుకోవడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెంపొందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని పృథ్వి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ బి నాయకులు నరేష్,మనోజ్ సందీప్, ఈశ్వర్,విజయ్ తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలు

## ఇబ్రహింపట్నం మండల విద్యాధికారి బండారి మదు



**ఇబ్రహీంపట్నం : సెప్టెంబర్ 8, రిపబ్లిక్ న్యూస్ :** ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సెప్టెంబర్ 5,డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు-2025 భాగంగా మండల పరిషత్ సమావేశ మందిరం, ఇబ్రహీంపట్నం వేదికగా మండల విద్యాధికారి అధ్యక్షతన మండల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు అని ఎంత టెక్నాలజీ వచ్చిన వారికి ప్రత్యామ్నాయం కారని చెప్పారు.గురువులు గౌరవింపబడిన చోటనే మంచి సమాజం నిర్మాణం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలోమండల ప్రత్యేక అధికారి శ్రీ నారాయణ , మండల తహశీల్దార్ బి ఎస్ ఎస్ వరప్రసాద్, ఎంపీడీవో మహమ్మద్ సలీం,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజన్న ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన కరాటే విద్యార్థులు




**ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్ 8, రిపబ్లిక్ న్యూస్ :-** రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కరాటే విద్యార్థులు పథకాలు సాధించారు. కరాటే విద్యార్థులు రెవెన్యూ గార్డెన్ కరీంనగర్ జిల్లా లో ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫూ బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆర్గనైజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా నుండి 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ఇబ్రహీంపట్నం కు చెందిన ఇద్దరు కరాటే విద్యార్థులు కటాస్ విభాగంలో ప్రథమ స్థానంలో సాయితేజ, రిశ్వంత్ లు బంగారు పథకాలు సాదించారు. అనంతరం టోర్నమెంట్ ప్రధాన జడ్జ్ రాజమల్లు మాస్టర్,ఆర్గనైజర్ శ్రీనివాస్ చేతులమీదుగా విద్యార్థులకు పథకాలు, ప్రశంసా పత్రాలు అందజేసారు. వివిధ జిల్లాల నుండి 400 మంది కరాటే విద్యార్థులు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగారాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, వాగ్దేవి డిగ్రీ కళాశాల చైర్మన్ కృష్ణ, డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ శ్రీనివాస్, ప్రభాకర్ జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు నవీన్, విశ్వ తేజ ,జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్,కరాటే విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ

### - అక్షరాస్యత దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు అక్షరాల విలువను తెలియజేసిన లయన్స్ క్లబ్ సభ్యులు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** చెన్నూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా చెన్నూరు పట్టణంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ సభ్యులు, ఈ కార్యక్రమంలో చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి, కార్యదర్శి లయన్ సొడం శ్రీనివాస్, కోశాధికారి, లయన్ నిమ్మల సాగర్, జోన్ చేర్ పర్సన్ మోదుగుపురం వెంకటేశ్వర్, ఐ క్యాంప్ చైర్పర్సన్ లయన్ కట్ట సదానందం, కో చైర్ పర్సన్ లయన్ కుంభం మల్లికార్జున్ రెడ్డి, లయన్ బెల్లంపల్లి నాగరాజు, లయన్ జక్కుల సత్యనారాయణ, లయన్ కాప్ప ప్రతాప్ సింగ్, ఎన్నం సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గొడిసెల మహేశ్వర్ రెడ్డి, ఎం సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## "పైపులైను పనులు పరిశీలించిన చైర్‌పర్సన్"



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్8 (రిపబ్లిక్ న్యూస్)** స్థానిక 14వ వార్డులో జరుగు తున్న పైపులైను మరమ్మత్తు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాల ప్రసాద్ కూడా పాల్గొన్నారు.

# మా గోడు వినండి

## బషీరాబాద్ రోడ్డు విస్తరణ ప్రభుత్వ స్థలం వైపు విస్తరించండి



**బషీరాబాద్ సెప్టెంబర్ 08 ( ప్రజా రిపబ్లిక్ )** బషీరాబాద్ కరణకోట్ రోడ్డు పనులు 42 మీటర్ల వెడల్పు తో పనులు ప్రారంభం అయ్యాయి. బషీరాబాద్ పశువుల దవాఖాన నుండి జిపిస్ ప్రాథమిక పాఠశాల వరకు నిరుయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలం వైపు కు రోడ్డు విస్తరణ జరపాలని స్థానికులు సోమవారం ఎఈ రిషికి వ్రాత పూర్వకంగా తెలియజేశారు. నిరూపయోగంగా ఉన్న స్థలం లో రోడ్డు విస్తరణ చేపట్టాలని తమ నివాసల వైపు గా రోడ్డు పనులు చేస్తే మా నివాసలకు ప్రమాదం ఉంటుందని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో స్థానికులు శ్రవణ్, సాయిలు గౌడ్, డా. నర్సింలు, ఎమ్మార్పిస్ కృష్ణ, హొటల్ రాములు, రఘు,ప్రమోద్, శ్రవణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండలంలో 843 ఇందిరమ్మ ఇండ్లు

### - మండల ప్రజా పరిషత్ అధికారి బింగి చిరంజీవి



**రాయికల్ పట్టణం. సెప్టెంబర్ 8.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలానికి 843 ఇండ్లు మంజూరు కాగా 550 ఇండ్లను ప్రారంభించారని మండల ప్రజా పరిషత్ అధికారి బింగి చిరంజీవి తెలిపారు ఎవరైనా అనుమతి పత్రాలు తీసుకున్న నుండి 45 రోజులు నిండితే అట్టి పనులు ప్రారంభించకుంటే ఇల్లు మంజూరి పత్రాన్ని రద్దు చేసే అధికారం మాకు ఉందని తెలిపారు అనుమతి పొందిన వారు వెంటనే పనూలు ప్రారంభించంలి ఇందిరమ్మ ఇల్లు రానివారు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శికి అప్లికేషన్ పెట్టుకోవచ్చని అతను అందుబాటు లేకుంటే నేరుగా మండల ప్రజా పరిషత్ కి వచ్చి మా కార్యలయము లో ఇయ్యాలని కానీ వారికి స్థలం మాత్రం ఉన్నవారే ఇందిరమ్మా ఇల్లుకు అర్హులు ఆధార్ కార్డు ఫోటోతో కూడిన అప్లికేషన్ ఫామ్ ఉండాలని ఇందిరమ్మ ఇల్లు కేవలం ఇంటీ యజమానురాలు అయి ఉండాలి ఆధార్ కార్డులో సొంత గ్రామమై ఉండాలి తప్పనిసరి సూచనలు గమనించాలి

# కరీంనగర్ డైరీ ద్వారా పాడి రైతుల జీవితాల్లో వెలుగులు

## కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్







**ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్ 8, రిపబ్లిక్ న్యూస్ :-** కరీంనగర్ డైరీ ద్వారా పాడి రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతూ రైతులకు అండగ నిలుస్తు పాల పరిశ్రమలో రాణిస్తున్నారని జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కరీంనగర్ డైరీ పాలకేంద్ర విక్రయ కేంద్రాన్ని బొల్లం మహేష్ ఎర్పాటు చేయ్యాగా కరీంనగర్ డైరీ చైర్మన్ చెల్మెడ రాజేశ్వర్ రావు తో కలిసి విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగం తో పాటు, పాల ఉత్పత్తి ద్వారా రైతులు ఆదాయ వనరులు సృష్టించుకుని వారి జీవితాల్లో వెలుగు నింపుకునేందుకు సంస్థ వారికి సహకారం అందిస్తుందని కరీంనగర్ డైరీ ద్వారా దాదాపు లక్ష కుటుంబాల్లో వెలుగు నిండు తున్నాయన్నారు. యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక వనరులు సృష్టించుకోవలని సుచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే సంజయ్, డైరీ చైర్మన్ రాజేశ్వర్ రావును నిర్వాహకులు శాలువా బొకేలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి,సహకారసంఘ చైర్మన్ బద్దం గోఫి, సహకారసంఘ వైస్ చైర్మన్ జిల్లల పవన్, భిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలాల దశరథ్ రెడ్డి ,నాయకులు నేమూరి సత్యనారాయణ,కంఠం రమేష్, ఎలేటి చిన్న రెడ్డి, జాజల జగన్ రావు,సున్నం సత్యం, దోంతుల తుక్కరాం,భోనగిరి భుమేష్, దోమకొండ చిన్న రాజన్న,మాజీ వార్డు సభ్యులు శేఖర్ డైరి నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 128 ఫిర్యాదులు

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం**

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించండి**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**




**నంద్యాల క్రైం, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 128 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పున:రావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. గమనిక: నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామానికి చెందిన ఎస్.చంద్రమ్మ తనకు జరిగిన అన్యాయాన్ని పి.జి.ఆర్.ఎస్ నందు జిల్లా ఎస్పీకి విన్నవించుకునేందుకు రాగా నడవలేని పరిస్థితిలో ఉన్న చంద్రమ్మ పరిస్థితిని చూసి జిల్లా ఎస్పీ ఆమె వద్దకే వచ్చి సమస్యను క్షుణ్ణంగా అడిగి తెలుసుకోని చట్ట పరిధిలో పరిష్కరిస్తానని ఆమెకు భరోసా కల్పించడం జరిగింది. అనంతరం సంబంధిత అధికారులతో సెల్ఫోన్ ద్వారా మాట్లాడి చట్టపరిధిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

**ఫిర్యాదులలో కొన్ని**

1).పాములపాడు మండలం వేంపెంట గ్రామానికి చెందిన యర్రసాని.నవీన్ అయిన నేను యర్రసాని.సాయిప్రసాద్ దగ్గర నుండి 90 సెంట్ల పొలమును తొమ్మిది లక్షల రూపాయలు పూర్తిగా చెల్లించి 2022 సంవత్సరంలో అగ్రిమెంట్ వ్రాయించుకోవడం జరిగింది. అప్పటినుండి రిజిస్ట్రేషన్ చేయించకుండా కాలయాపన చేస్తూ మేము సాగు చేస్తున్న పొలం నుండి దౌర్జన్యంగా గెంటివేయడం జరిగిందని మాకు న్యాయం చేయండని వేంపెంట గ్రామానికి చెందిన నవీన్ తండ్రి అయిన వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

2).నాకు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి సంఘ తమిళ, సుల్తాన్ ఖాన్ అనే వ్యక్తులు నా వద్ద ఆరు లక్షల రూపాయలు తీసుకొని జాబ్ ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా నన్ను మోసం చేశారని నాకు న్యాయం చేయండని సిరివెళ్ల గ్రామానికి చెందిన దక్క. నడిపి చింతలన్న జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

3).నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామానికి చెందిన షేక్ ఖాజా అనే వ్యక్తికి 3,30,000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. మా పరిస్థితి బాగోలేక నా డబ్బులు నాకు తిరిగి ఇవ్వమని అడిగితే దుర్భాషలాడుతూ చంపుతానని బెదిరిస్తున్నాడని ముసలిదానినైన నాకు సహాయం చేయండని అదే గ్రామానికి చెందిన చంద్రమ్మ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# విజయోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

## పల్లె నివాసానికి రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు







**అనంతపురం (ప్రతినిధి), సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):** పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యేలు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ,జయనాగేశ్వర్ రెడ్డి ,బండారు శ్రావణి , ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, రాంభూపాల్ రెడ్డి ,మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి ,సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటేష్ , ఏ డి సి సి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి తదితరులు మాజీ మంత్రి నివాసంలో తేనీటి విందు స్వీకరించారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో పాటు కూటమి పార్టీ కి సంబంధించిన మంత్రులు ఎమ్మెల్యేలు ఈనెల 10న అనంతరం నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు విచ్చేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి భారీ సక్సెస్ చేసే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యేలకు ,ఎమ్మెల్సీలకు స్థానిక ప్రజాప్రతినిధులకు రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచించారు. ముఖ్యమంత్రి హాజరయ్యే అనంతలో నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నామని , అందుకు తగిన విధంగా వాహనాల ఏర్పాటు సభ వేదిక సభా ప్రాంగణము వాహనాల పార్కింగ్ భోజనాలు , నీటి వసతి పెద్ద ఎత్తున చేపట్టాలని ఎమ్మెల్యేలకు తెలిపారు. అంతేకాకుండా ఎక్కడ ట్రాఫిక్ సమస్య లేకుండా కూటమి పార్టీ కార్యకర్తలు పోలీసులతో సహకరించాలని కోరారు. అనంతరం పల్లె నివాసంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి డాక్టర్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, శ్రీ బాలాజీ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు, కళ్యాణ దుర్గం డీ ఎస్ మూర్తి ,పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీ నాయకులు సామకోటి ఆదినారాయణ , వెంగళమ్మ చెరువు సింగల్ విండో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు పుల్లప్ప నల్లమడ మండలం చిన్నపరెడ్డి కూటమి పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో సాంకేతిక పాత్ర

## ముంబైలో జరిగే సదస్సుకు అనంత మేయర్ వసీం




**అనంతపురం(కార్పొరేషన్), సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):** ముంబైలో జరిగే సదస్సుకు నేడు అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం హాజరు కాబోతున్నారు. ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో పట్టణ జీవనాన్ని మెరుగుపరచడంలో సాంకేతిక పాత్ర అనే అంశంపై సదస్సు జరుగుతుంది. నగరాలు పట్టణాలు రోజు రోజుకి అభివృద్ధి చెందడం వల్ల జనాభాకు అనుగుణంగా వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం పై ఈ సదస్సులో వివిధ ప్రాంతాల నుంచి హాజరైన వారు తమ అనుభవాలను పంచుకుంటారు. ఇదే సదస్సులో " స్మార్ట్ సిటీస్ " అనే అంశంపై జరిగే ఓ సెషన్ లో అనంతపురం మేయర్ మొహమ్మద్ వసీం సలీం కూడా వక్తగా పాల్గొని అనంతపురం నగరంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చేపట్టిన కార్యక్రమాలతో పాటు నగరం అభివృద్ధి కి అనుగుణంగా ఇంకా ఏ ఏ సాంకేతిక పద్ధతులను అవలంబించాలో ఆ సెషన్ లో వివరిస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి ప్రొఫెషనల్స్ అడిగే ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందినటువంటి ప్రముఖులు,మేయర్లు ఈ సదస్సులో పాల్గొంటుండగా అనంతపురం మేయర్ గా నాకు అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందని మేయర్ వసీం సంతోషం వ్యక్తం చేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# పరిశ్రమల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందజేస్తాం

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, సెప్టెంబరు 08,(ప్రజా రిపబ్లిక్):** నంద్యాల జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పారిశ్రామికవేత్తలకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సూచించారు. సోమవారం కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీలోని సోమిశెట్టి తనీష్ కన్వెన్షన్ హాల్లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టిజి. భరత్, ఏపిఐఐసి డైరెక్టర్ అభిషేక్ కిషోర్, కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల జిల్లాకు 1/3 వంతు వ్యవసాయపరంగా చాలా పంటలు పండించడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా నంద్యాల జిల్లాలో పండించే నంద్యాల సన్నా రకం బియ్యం రాష్ట్రంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా మిర్చి, జొన్న, అరటి పండ్ల పెంపకం చేపట్టడం జరుగుతోందన్నారు. వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలకు పుష్కల అవకాశాలు ఉన్నాయన్నారు. బనగానపల్లె నియోజకవర్గం వైపు ఎక్కువ శాతం సున్నపురాయి, ఇనుప ఖనిజాల వ్యాపార నిర్వహణ చేపట్టడం జరుగుతోందన్నారు. అదేవిధంగా 33 శాతం అటవీ సంపదతో జిల్లా వ్యాపార పర్యావరణ పరంగా మెరుగైన స్థానంలో ఉందన్నారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తికి వ్యవసాయ అనుబంధ రంగాల నుండి 42 శాతం, పర్యాటకం పరంగా ఎక్కువ శాతం పురాతన దేవాలయాలు ఉండడం వలన 39 శాతం సర్వీసెస్ రంగం ద్వారా అందే అవకాశం ఉందన్నారు. ఇంకా పరిశ్రమల పరంగా 19 శాతం మేరకు సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. ఏ జిల్లాలో అయితే పరిశ్రమలు పెద్ద ఎత్తున ముందుకు వెళ్తాయో ఆ జిల్లా అన్ని రంగాల్లో ముందుండే అవకాశం ఉంటుందన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు పరిశ్రమలు తదితర రంగాల్లో 50 శాతం అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నంద్యాల జిల్లాలో 7 సిమెంటు కర్మాగారాలు ఉండడం జరిగిందన్నారు. అదే విధంగా జిల్లాలో వ్యవసాయం మరియు ఆహార ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు అనుకూల అవకాశాలు ఉన్నాయని సదరు కేంద్రాల ఏర్పాటు పై దృష్టి సారించాలని కలెక్టర్ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సూచించారు. జిల్లాలో ఏ విధమైన పరిశ్రమ ఏర్పాటుకైన జిల్లా యంత్రాంగం వైపు నుండి పూర్తి సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో కూడా నూతన సాంకేతికతను అవలంబించుకుంటూ ఇంకా ఎక్కువ శాతం పరిశ్రమల స్థాపనకు కృషి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టిజి. భరత్ ఉమ్మడి జిల్లాను పారిశ్రామికంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ అంశాల పై మంత్రి వివరించారు. అనంతరం నిరుద్యోగ యువత రూపొందించిన కర్నూల్ కెరియర్స్ వెబ్సైట్ ను మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా అందుకు సంబంధించిన పోస్టర్లను ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ ఆర్ఎస్ అర్జీదారులు సంతృప్తి చెందేలా

# నాణ్యమైన పరిష్కారం చూపాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్. -పీజీఆర్ఎస్ కార్యక్రమంలో 284 అర్జీలు**



**నంద్యాల, సెప్టెంబర్ 08,(ప్రజా రిపబ్లిక్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలకు బాధితులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ కార్యక్రమం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ, డిఆర్డిఏపిడి తదితర అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్ మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలు పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి సిబ్బందిపై ఆధారపడకుండా స్వయంగా అధికారే బాధితులతో మాట్లాడి అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా నిర్దేశించిన గడువు లోపల పరిష్కరించాలన్నారు. అనంతరం బాధితుల నుండి అర్జీలు స్వీకరించారు.

**పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన కొన్ని అర్జీలు**

డోన్ మండలం, చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన వి. పుల్లమ్మ సర్వే నెంబర్ 181/4 లో 4 ఎకరాల భూమి తమ పేరు మీద ఉంది. ఈ భూమికి సంబంధించి 3.60 ఎకరాల భూమి మాత్రమే ఆన్లైన్ లో ఎక్కింది మిగతా 40 సెంట్లు ఆన్లైన్లో ఎక్కించాలని జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. ఆత్మకూరు మండలం, వడ్లరామాపురం గ్రామానికి చెందిన కె. సరోజమ్మ సర్వేనెంబర్ 631 లో 1.45 ఎకరాల భూమి ఉంది. ఈ భూమికి కొత్త పాస్బుక్కులు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. పాణ్యం మండలం, కొండజూటూరు గ్రామానికి చెందిన కె. శ్రీనివాసరావు నంద్యాల ఆర్టీసీ డిపో నుండి గోరుకల్లకు వెళుతున్న బస్సును కొండజూటూరు గ్రామం వరకు బస్సుపంపాలని జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. కొత్తపల్లి మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన కె.భారతి గత మూడు సంవత్సరాల క్రితం తనకు వస్తున్న వికలాంగుల పెన్షన్ను తొలగించడం జరిగిందని తిరిగి తనకు పెన్షన్ పునరుద్ధరించాలని జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు 284 అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# విజయవంతంగా ముగిసిన మధుమణి చెవి,ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల వైద్య శిబిరం

**వందమందికి ఉచిత శస్త్ర చికిత్సలు**

**ఐదు రోజులలో వెయ్యి మందికి ఉచిత ఓపిడి సేవలు**

**అవసరమైన వారికి రక్త పరీక్షలు, వినికిడి పరీక్షలు చేసి ప్రతి ఒక్కరికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ**

**50 లక్షల విలువ చేసే వైద్య సేవలు పేదలకు ఉచితంగా అందజేసిన మధుమణి ఆసుపత్రి.**

**భవిష్యత్తులో కూడా ప్రతి ఏటా నిర్వహిస్తామని ప్రకటించిన డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ మణిదీప్.**



శస్త్ర చికిత్స చేస్తున్న డాక్టర్ మధుసూదన్ రావు.

**నంద్యాల, సెప్టెంబర్ 08, (ప్రజా రిపబ్లిక్):**
మధుమణి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు ప్రముఖ ఈ.ఎన్.టి. వైద్యులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్ మరియు డాక్టర్ నాగమణి ల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న 35 వ ఉచిత చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల వైద్య శిబిరం ఆదివారం సాయంత్రం ముగిసింది. ఈ శిబిరంలో మొత్తం 100 మంది కి శస్త్ర చికిత్సలు, వెయ్యి మందికి ఓపిడిలో ఉచితంగా చూడడం జరిగింది. అవసరమైన రక్త పరీక్షలు, వినికిడి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 50 లక్షల విలువైన వైద్య సేవలు నిరుపేదలకు అందించారు. మధుమణి చారిటబుల్ సొసైటీ సహకారంతో డాక్టర్ మధుసూ ధన్ రావు తల్లిదండ్రులు చిత్తలూరు వెంకట శెట్టి, పులమ్మ ల జ్ఞాపకార్థం ఈ శిబిరం ప్రతి ఏటా గత 34 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు.

ఈ శిబిరంలో మధు మణి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ మణిదీప్,డాక్టర్ రోహిత్, డాక్టర్ సురేఖ లతో పాటు దేశంలో వివిధ నగరాలకు చెందిన ప్రముఖ చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్స నిపుణులు చెందిన డాక్టర్ దూబే,డాక్టర్ సంజయ్ అగర్వాల్, డాక్టర్ నంజుండప్ప,డాక్టర్ శ్రీనివాసమూర్తి, డాక్టర్ హర్షద్ హుస్సేన్, డాక్టర్ పలని అప్పన్,డాక్టర్ విద్యాసాగర్,డాక్టర్ శ్రీపతి నాయుడు పాల్గొని ఉచిత శస్త్ర చికిత్సలు చేశారు. శస్త్ర చికిత్సలకు అవసరమైన అనస్తీషియా సేవలు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మాధవి, డాక్టర్ వంశీ అందజేశారు.
శిబిరం ముగింపు సందర్భంగా డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా తమ మధు మణి చారిటబుల్ సొసైటీ ద్వారా ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం ప్రతిఏటా నిర్వహిస్తామని తెలిపారు.
ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ మధుమణి ఆసుపత్రి వైద్య సేవలు నంద్యాల వైద్యులకు గర్వకారణం అన్నారు. ఈ స్థాయి ఉచిత సేవలు దేశంలో మరెక్కడ లేనివిధంగా నంద్యాలలో మాత్రమే నిర్వహిస్తున్నారని కొనియాడారు.

## శ్రీ అంభ సహిత యాగంటి ఈశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మార్వో



**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 8, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**సోమవారం ఎన్. కోంతలపాడు గ్రామములో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అంభసహిత యాగంటీశ్వర స్వామి ఆలయం ఎంతో పవిత్రమైన దేవస్థానం కావడం కొంతలపాడు గ్రామంలో వెలసిన ఆలయాన్ని ఓర్వకల్లు మండల ఎమ్మార్వో విద్యా సాగర్ సందర్శించి స్వామివారి పూజలో పాల్గొన్నారు, ఆలయకమిటీ ఛైర్మెన్ శ్రీనివాసులు ఎమ్మార్వోకి స్వాగతం చెప్పి స్వామి వారికిప్రత్యేకపూజలుజరిపించారు,ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామ తలార్లు,ప్రజలు పాల్గొన్నారు,

## ఏపీవో వసుధ రెడ్డికి డాక్టరేట్



**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్): -** బండి ఆత్మకూరు మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమ అధికారిణిగా పనిచేస్తున్న వి.వసుధ రెడ్డికి లభించింది. ఆమె సోషియాలజీ విభాగంలో ఆచార్య జి.జానకి రామయ్య పర్యవేక్షణలో కడప జిల్లాలోని పెండ్లిమర్రి, రామాపురం, టీ.సుండుపల్లి, గాలివీడు మండలాల్లో ఇందిరా క్రాంతి పథకం పొదుపు గ్రూపులపై చేసిన పరిశోధనలకు ద్రవిడ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆమెకు డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు,సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తు అభినందించారు.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్.. విజయోత్సవ సభ సూపర్ సక్సెస్ కావాలి

**అహుడ ఛైర్మన్ టిసి వరుణ్**





**అనంతపురం (రాంనగర్), సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):**
సూపర్ హిట్ విజయోత్సవ సభ సూపర్ సక్సెస్ కావాలని జనసేన పార్టీ అవుడా ఛైర్మన్ టిసి వరుణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అహుడ ఛైర్మన్ టిసి వరుణ్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేపట్టారు. టీ.సి.వరుణ్ సూచనల మేరకు జనసేన నాయకులు సిద్దు, శ్రీ సాయి ఆధ్వర్యంలో ఆటో పోస్టర్లను అధ్యక్షులు టి.సి.వరుణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ,తాతంశెట్టి నాగేంద్ర నగర అధ్యక్షులు పొదిలి బాబురావు తదితరులు ఉన్నారు. విజయోత్సవ సభను దిగ్విజయం చేయాలని పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జనసైనికులు, పార్టీ శ్రేణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం




**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 8, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సోమవారంఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రేటర్ రాయలసీమ ప్రాంతం లోనీ ఈడీగా కులస్తులులకు ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలు పొందలేక ఈడీగా కులస్తులులకు జరుగుతున్న అన్యాయాల పై సోమవారం కర్నూలు జాయింట్ కలెక్టర్ నవ్య కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, గేవ ప్రెసిడెంట్ రామకృష్ణ గౌడ్ , వెంకటేష్ గౌడ్, నరేష్ గౌడ్ పాల్గొన్నారు

## హత్యయత్నం కేసులో ముద్దాయికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష రూ.5,000/- జరిమాన



**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):** పాత మనస్పర్ధలతో హత్యాయత్నం చేసినట్లు రాగిపోగుల నారాయణ అనే వ్యక్తి పై సిరివెళ్లకు చెందిన జంబుల నడిపి ఓబులేసు ఫిర్యాదు చేయడం జరిగింది. సోమవారం కోర్టు ముద్దాయికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష రూ. 5,000/- జరిమాన విధించింది. వివరాల్లోకి వెళ్తే 21.7.2019వ తేదీన ఫిర్యాది అతని స్నేహితులు కలిసి కాలక్షేపం కోసం లింగమయ్య అరుగు వద్ద మాట్లాడుకొనుచుండగా ముద్దాయి పాత మనస్పర్ధలను మనసులో ఉంచుకొని ఫిర్యాది వీపుపైన పొడవడానికి ప్రయత్నించగా తప్పించుకునే ప్రయత్నంలో చిన్న కత్తి గాయం, ఎడమచేతి మనికట్టు వద్ద బలమైన రక్త గాయాలు కావడం జరిగిందని నన్ను చంపడానికి వచ్చిన రాగిపోగుల నారాయణ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు నమోదు చెయ్యడం జరిగింది. సదరు కేసు దర్యాప్తు అధికారి ఎస్ఐ తిమ్మా రెడ్డి నిర్వహించారు. కేసు ట్రయల్లో సాక్షులను హాజరుపరచడంలో, న్యాయపరమైన కార్యక్రమాలను ఎస్ఐ పీరయ్య చర్యలు తీసుకోవడం జరిగింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శివ ప్రసాద్ రావు కోర్టులో వాదనలు వినిపించగా నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ముద్దాయికి ఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 5,000/- జరిమాన విదించడం జరిగింది. కేసు విషయం ఎప్పటికప్పుడు పై ఆధారికారులకు తెలియజేస్తూ సాక్షులను కోర్టులో హాజరుపరిచేందుకు కృషి చేసిన సబ్ ఇన్స్పెక్టర్ని కోర్ట్ కానిస్టేబుల్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను అభినందించడం జరిగింది.

## మాతృభూమికి కళార్చన లో తెలుగు,హిందీ,ఆంగ్ల భాషలలో వ్యాసరచన పోటీలు.



**నంద్యాల,సెప్టెంబర్ 08,(ప్రజా రిపబ్లిక్):**కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో,నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ ల సంయుక్త నిర్వహణలో ఈనెల 1వ తేదీ నుండి పాఠశాలల విద్యార్థులకు నిర్వహిస్తున్న మాతృభూమికి కళార్చన పోటీలలో భాగంగా సోమ వారం నిర్వహించిన సంస్కృత శ్లోకాలు,కవితా గానం పోటీలలో విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారు. రెండు అంశాలలో దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ప్రముఖ ఆధునిక తెలుగు కవుల కవితలను భావ యుక్తంగా గానం చేశారు. కఠినమైన సంస్కృత శ్లోకాలను అలవోకగా, రాగ యుక్తంగా ఆలాపించారు.కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, నిర్వాహకులు వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్ పోటీలను పర్యవేక్షించగా,వివిధ పోటీలకు ప్రసాద్,గోపాలకృష్ణ, కమలాకర్, నీలకంఠమాచారి, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# రాయికల్ మండలానికి 10 గ్రామ రెవిన్యూ పరిపాలన అధికారులు రావచ్చు.

## రాయికల్ తాసిల్దార్ నాగార్జున వెల్లడి



**రాయికల్ పట్టణం.సెప్టెంబర్ 8. ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలానికి 15 మంది రెవెన్యూ గ్రామ పాలన అధికారులను నియమించవచ్చని తాసిల్దార్ నాగార్జున తెలిపారు రాయికల్ మండలం నుండి గతంలో 15 మంది రెవెన్యూ సిబ్బందిని ప్రభుత్వానికి పంపడం జరిగిందని రాయికల్ మండలానికి 20 క్లస్టర్ గ్రామాలు అవసరం ఉన్నాయని ఇప్పుడు మాత్రం 15 తప్పని సరిగా కావాలి అని ప్రభుత్వం ఎంతమంది గ్రామ రెవెన్యూ పరిపాలన అధికారులను నియమిస్తారో నాగార్జున అన్నారు, గతంలో మా రెవెన్యూ కార్యాలయం నుండి 15 మంది గ్రామ సేవకులను జగిత్యాల డివిజన్ కు పంపించాము రాష్ట్రంలో ఐదు వేలమంది ఎగ్జామ్స్ రాసి పాసయ్యారు మరి ఎంతమంది రాయికల్ వస్తారు తెలియదు ఇందిరమ్మ ఇళ్లకు మొరము ఇసుక ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని కావాలని దళారులు మధ్యలో చేరి యాభై ట్రిప్పులు కావాలని అప్లికేషన్ పెడుతున్నారని ఒకసారి 50 ట్రిప్పుల అనుమతి ఇవ్వరాదని తాసిల్దార్ నాగార్జున అన్నారు.

# ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని 17 వార్డు గంగంపేట్ లో రేషన్ షాప్ వద్ద ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యాన్ని ఇస్తున్నందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావుల చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 17,వ వార్డ్ ప్రజలు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలం తెరాస ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డ్ ఇచ్చిన దాఖలాలు లేవని, పెండ్లి అయి పిల్లలు 09 సంవత్సరాల వయసు వచ్చిన గాని రేషన్ కార్డులో పేరు లేదని, కొత్త రేషన్ కార్డ్ లేక ప్రభుత్వ పథకాలకు దూరమై ఉంది బీదవారు బాధపడ్డారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ 06 నెలల్లో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డ్ ఇవ్వడం చాలా సంతోషకరమని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి పేదవాడికి సన్నబియ్యం ప్రతి ఒక్కరికి 06 కిలోల చొప్పున సన్నబియ్యం పంచుతున్న ఘనత తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంనీకే సాధ్యమని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి ఏ సన్న బియ్యాన్ని తింటున్నారో ఆ సన్న బియ్యాన్ని పేద ప్రజలు ఇస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 17 వార్డ్ మాజీ కౌన్సిలర్, వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సోగ్రబి, అక్బర్, నరేష్, అబు శాన్, సోనీ, వాజీద్, సురేష్, సమిద్,రాజేందర్, తబ్రేస్, గయాస్, ధర్మరాజ్, కైసర్, షహీద్,రాములు, పసి, షేకిల్ రెహమాన్, శంకర్, చాంద్, షేకిల్ తదితరులు పాల్గొన్నారు.

# రామాజీపేటలో గణేష్ నిమజ్జోత్సవం పూర్తి






**రాయికల్ రురల్ సెప్టెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో నివజనోత్సవం ముగించారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మూడు బొమ్మల వద్ద గణేష నిమజ్జనోత్సవాలతో డిజె సౌండ్లతో డ్యాన్సులు చేస్తూ పిల్లలు కాకుండా పెద్దలు కూడా డాన్సులు చేస్తూ ఈ ఉత్సవంలో పాల్గొన్నారు నిమజ్జనా పూర్తి చేశారు

# జీపివో నియామకాలు పట్ల హర్షం

## జగిత్యాల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ భూక్య రాకేష్ నాయక్



**రాయికల్ పట్టణం సెప్టెంబర్ 8. ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ భూక్య రాకేష్ నాయక్ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలకుల చర్యల వల్ల అస్తవ్యస్తంగా మారిన రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరణలో భాగంగా గ్రామ పాలధికారులుగా (జీ పి వో) నియమించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన జగిత్యాల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ భూక్య రాకేష్ నాయక్ గతంలో ఉన్న విఆర్వో వ్యవస్థను రద్దు చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. రెవెన్యూ సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు, రైతులకు సేవ చేస్తూ బాధ్యత గా ఉంటారని, ధరణి ద్వారా పట్టిన దరిద్రాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి చట్టం ద్వారా ప్రక్షాళన చేయడానికి నడుం బిగించారని పేర్కొన్నారు.

# గురువు మిస్ యువకుల పైన కేసు

# గుప్త నిధుల కేసు దర్యాప్తు అంతంతే



గుప్త నిధులు తవ్వకాలు జరిపిన గిర్నీ




బషీరాబాద్ పోలీస్ స్టేషన్

**బషీరాబాద్ సెప్టెంబర్ 08 ( ప్రజా రిపబ్లిక్ )** బషీరాబాద్ లో గుప్త నిధుల తవ్వకాలు కలకలం రేపిన ఘటన లో సంచలన నిజాలు బయట పడుతున్నాయి. అసలైన గురువును వదిలేసి యువకులను బలి చేశారు అని ఆరోపణలు వస్తున్నాయి. నిధులు ఉన్నాయి పూజల చేసి తీస్తే బంగారం ఉంది అని యువకులకు ఆశలు లేపిన గురువును వదిలేసి పట్టుకోకుండా ఆశలకు లో నై తవ్వకాలు జరిపిన వారి పైన కేసు లు పెట్టి వదిలేశారు.

### సీఐ దర్యాప్తు చేస్తున్నారా!

గుప్త నిధుల కేసులో దర్యాప్తు నిమిత్తం ఆదివారం బషీరాబాద్ చేరుకున్న సీఐ నాగేష్ దర్యాప్తు ముమ్మరం చేసి అసలైన వ్యక్తులను పట్టుకోవడానికి ప్రయత్నలు చేస్తున్నారా లేదా అని ప్రజలకు సందేశాలు నివృతం అవుతున్నాయి. ఆదివారం సాయంత్రం 3 గంటలుగా బషీరాబాద్ స్టేషన్ లోనే ఉన్న సీఐ నాగేష్ అసలైన నిందుతులను పట్టుకొకకుండా తవ్వకాలు జరిపిన వారి పైన కేసు లు పెట్టి చేతులు దులుపు కున్నారా అని అనుమానాలు తలేతుతున్నాయి.


### గురువు ఎలా తప్పించుకున్నాడు నిఘా కెమెరా నిద్ర పోతుందా

తవ్వకాలు జరుపుతున్న సమయం లో అందరు పాత భవనం గిర్నీలోనే ఉండి దొరికి పొగ గురువు ఎలా తప్పించుకున్నాడు అనే సందేహాలు ప్రజలకు వస్తున్నాయి. బషీరాబాద్ లో నిఘా కెమెరాలు ఉన్నాయి ఆ వ్యక్తి ఏటునుండి పోయాడు అనేది నిఘా ద్వారా తేకుసుకొని పట్టుకునే ప్రయత్నం చేయలేదా అనే సందేహాలు వస్తున్నాయి. అసలు బషీరాబాద్ లో నిఘా కెమెరా లు ఉన్నాయా లేదా ఉంటే పనిచేస్తున్నాయా అనేది అర్థం కావడం లేదు

### గురువును పోలీసులు తప్పించారా

ఎంతో మందికి గుప్త నిధులు ఉన్నాయి ఆశలు లేపి వారిని బలి పశువులువ గా మారుస్తున్న దొంగ పూజారులు గురువుల ను పట్టుకొని సరైన శిక్షలు విధిస్తే అమాయక జనాలు యువకులు బలి కాకుండా ఉంటారు. అలాంటి వ్యక్తిని పట్టుకుకోకుండా పోలీసులు ఏమయినా తపోయించారా అనేది ప్రజలకు సందేహాలు వస్తున్నాయి ఇలాంటి వారికి సరైన శిక్షలు విధిస్తే సామాన్య ప్రజలకు ఇలాంటి గుప్త నిధుల ఆలోచన నుండి మార్చ వచ్చు.

### కేసు దర్యాప్తు కొనసాగుతుంది. గురువు ను పట్టుకొని శిక్ష పడేలా చూస్తాం సీఐ నగేష్




గుప్త నిధుల కేసు దర్యాప్తు చేస్తున్నం ఏడుగురి నిందుతులతో పాటు అసలైన నిందుతుడైనా గుప్త నిధుల గురువుని కేసు లు చేర్చాం పట్టుకొని ప్రస్తుతం ఉన్న వారితో పాటు కేసు లు పెడ్తం అని సీఐ నగేష్ తెలిపారు.

### గురువులను పట్టులోని శిక్షించాలి సీఐటీయు నాయకులు శ్రీనివాస్



అసలైన గురువులను పట్టుకొని వారికీ సరైన శిక్షలు విధించాలని ఆలా జరిగితేనే గ్రామాల్లో ఇలాంటి సంఘటనలు జరగవని ఇలాంటి వారిని ఊరికే వదిలేస్తే గ్రామల్లో ఇలాంటి గురువుల వల్ల అనేక మంది యువకులు చెడు మార్గాలు ఎంచుకుంటారు. ఇలాంటి వారికీ సరైన శిక్షలు విధిస్తే నే సమాజం లో చెడు ను నివారించ వచ్చు అని జిల్లా సీఐటీయు నాయకులు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# 16,వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కరించాలని కమిషనర్ కు వినతి పత్రం



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని 16, వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ ఆ వార్డు ప్రజలు తెలంగాణ స్టేట్ సెక్రటరీ, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ తో కలిసి సోమవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా పెరుగుతోందని, బోర్లు ఎండిపోవడంతో ప్రజలు పూర్తిగా మున్సిపల్ నీటి సరఫరాపైనే ఆధారపడ్డారని తెలిపారు. ఒక రోజు నీరు వస్తూ మరొక రోజు రాకపోవడం, వస్తున్నా గానీ నీరు తక్కువ ప్రెషర్‌లో రావడం వలన మహిళలు, చిన్నపిల్లలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా ముజాహిద్ మాట్లాడుతూ ప్రతిరోజూ నీటి సరఫరా నిరంతరంగా చేయాలని, అవసరమైతే తక్షణం ట్యాంకర్ సదుపాయం కల్పించాలని, దీర్ఘకాలిక పరిష్కారంగా కొత్త పైప్‌లైన్ లేదా కొత్త సోర్స్ ఏర్పాటు చేయాలని కమీషనర్ ను కోరారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ విద్యార్థుల ర్యాలీ



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)** గత మూడు సంవత్సరాల పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల జగిత్యాల జిల్లా అధ్యకుడు పోతని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కోరుట్ల పట్టణంలో విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం అన్యాయమని అన్నారు. గవర్నమెంట్ ఫీజులు ఇవ్వకుండా, విద్యార్థులు పీజులు కట్టకుండా కళాశాలలు ఏ విధంగా నడుపుతారని ప్రశ్నించారు. దాదాపు సంవత్సరం నుండి విద్యార్థిని విద్యార్థులు అందరూ పోస్ట్ కార్డుల ద్వారా ముఖ్యమంత్రికి స్కాలర్షిప్ ల గురించి ఉత్తరాలు రాయడం జరిగిందని, కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు కూడా ఎన్నోసార్లు సచివాలయంకు వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడికి నిజామాబాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)** 2001 నుండి 2023 సంవత్సరాలలో జగిత్యాల జిల్లాలోని సాతారం ఐలాపూర్, తక్కలపల్లి పాఠశాలలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి, 2023 లో గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పదోన్నతిపై నిజామాబాద్ జిల్లా కమ్మరీపల్లి మండల కోనాపూర్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న చౌడారపు రాంప్రసాద్ కు నిజామాబాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు (జిహెచ్ఎం కేటగిరీలో) లభించింది. చౌడారపు రాంప్రసాద్ గత పది సంవత్సరాలుగా తాను పనిచేసిన పాఠశాలలలో గణిత స్టడీ మెటీరియల్ పంపిణీ, గణిత సూత్రాల కార్డులు పంపిణీ, గణిత ల్యాబ్ ఏర్పాటు చేశారు. జనవిజ్ఞాన వేదిక జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా, తెలంగాణ గణితఫోరం రాష్ట్ర సలహాదారునిగా పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. నాలుగుసార్లు ఎస్సీఈఆర్టీ రాష్ట్ర గణిత సెమినార్ కు ఎంపిక అయ్యారు. 2022 లో జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక అయ్యారు.

# నేడు తెలంగాణ భాషా దినోత్సవం

## కాళోజీ నారాయణరావు జయంతి .

**రాయికల్ పట్టణం. సెప్టెంబర్ 08.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో వీర తెలంగాణ నాది వేరు తెలంగాణ నాది వేరై కూడాతెలంగాణ వీర తెలంగాణ ముమ్మాటికీ అని ఎలుగెత్తి చాటిన ప్రజా కవి స్వర్గీయ కాళోజీ నారాయణరావు ఆయన జయంతి సెప్టెంబర్ 09న తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు తెలుగు పండితులు మహేశ్వర శర్మ తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 9న తెలంగాణ భాషా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తుంది. ఈ తేదీని కాళోజీ నారాయణరావు 100వ జయంతి సందర్భంగా ఎంచుకున్నా రు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బీపీ ఆచార్య2015లో ప్రభుత్వ ఉత్తర్వు లు (%+.ా. ౯. చీశీ%. 67) జారీ చేశారు, తద్వా రా ఈ తెలంగాణా భాషాదినోత్సవం రాష్ట్రవ్యా ప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుపుతున్నారని ఆయన వివరించారు. ఈ నిర్ణయం వెనుక తెలంగాణ భాషా, సాంస్కృతిక అస్తిత్వా న్ని బలోపేతం చేయాలనే ఆకాంక్ష స్పష్టంగా కనిపిస్తుంది. ఇది దశాబ్దాల పాటు వివక్షకు గురైన ఒక తెలంగాణ ప్రాంతీయ మాండలికానికి అధికారిక గుర్తింపు కల్పించిన ఒక చారిత్రక నిర్ణయమని చెప్పారు



తెలంగాణ భాషా దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ వేడుకలు రాష్ట్రరాజధాని హైదరాబాద్తో పాటు అన్ని జిల్లా మండల కేంద్రాల్లోనూ జరుగుతాయి. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు భాషా చైతన్య కార్యక్రమాలు, చర్చా గోష్ఠులు, వ్యా సరచన, ఉపన్యా స మరియు కవితా పోటీలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలు భాషాభిమానాన్ని పెంచడం, కొత్తదృక్కో ణాలను ప్రోత్సహించడం, మరియు భాషా, సాహిత్య రంగంలో కృషి చేసిన వారికి ప్రోత్సా హం అందించడం వంటి లక్ష్యా లను కలిగి ఉన్నా యని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు .

# పోలీస్ బందోబస్తు సమీక్ష నిర్వహణ








**అనంతపురం ( క్రైమ్), సెప్టెంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):**
సూపర్ సిక్స్ – సూపర్ హిట్ విజయోత్సవ సభ నేపథ్యంలో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ అడిషనల్ డి.జి.పి శ్రీ మధుసూదన్ రెడ్డి ఐపీఎస్ ( శాంతిభద్రతల విభాగం ) గారితో కలసి అనంతపురం పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సెక్యూరిటీ రివ్యూ మిటింగ్ నిర్వహించి బందోబస్తు పర్యవేక్షణలో పాల్గొననున్న పోలీసు ఉన్నతాధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం సభాస్థలి, వేదిక, హెలీప్యాడ్ , పార్కింగ్ స్థలాల వద్ద బందోబస్తు మరియు హైవే పై ట్రాఫిక్ మళ్లింపు పాయింట్స్ ను సమీక్షించారు. సి.సి కెమెరాల పనితీరు, డ్రోన్స్ తో నిఘాను రివ్యూ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని సెక్టార్ల అధికారులకు సూచనలు చేశారు. మొత్తం బందోబస్తు ప్రణాళికలను పిపిటి ద్వారా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ వివరించారు. అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని... విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అప్పగించిన విధులు సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు ఈ సమీక్షలో ఆపరేషన్స్ ఐజిపి సి.హెచ్ శ్రీకాంత్ , అనంతపురం రేంజ్ డిఐజి డాక్టర్ షిమోషి, డి.ఐ.జి లు సెంథిల్ కుమార్ , డాక్టర్ కోయ ప్రవీణ్ , గోపీనాథ్ జెట్టి , అమ్మిరెడ్డి , విజయరావు , భూసారపు సత్య ఏసుబాబు , డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి , కేకేఎన్ అన్బురాజన్ , ఉమ్మడి అనంతపురం జిల్లాల ఎస్పీలు పి.జగదీష్ , రత్న తదితరులతో పాటు పలువురు ఎస్పీలు, ఏఎస్పీలు, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన వైయస్సార్సిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ బాబు



**చౌడేపల్లి సెప్టెంబరు 8 రిపబ్లిక్ న్యూస్**
రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ బాబు, చౌడేపల్లి మండల వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మిద్దింటి కిషోర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా అక్రమ నిర్బంధంలో ఉండి మధ్యంతర బెయిల్ పొందిన నేపథ్యంలో హైదరాబాదులోని ఎంపీ మిథున్ రెడ్డి నివాసంలో కలిసినట్లు తెలిపారు.

## పల్లెల పరిశుభ్రతకు పారిశుద్ధ్యం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.!

**: ఎమ్మెల్యే జయసూర్య**





**నందికొట్కూరు , సెప్టెంబర్08, (రిపబ్లిక్ న్యూస్) :**
పల్లెల పరిశుభ్రతకు పారిశుధ్యం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య పేర్కొన్నారు . మండల పరిధిలోని కోనేటమ్మ పల్లె గ్రామంలో మ్యాజిక్ డ్రైనేజ్ భూమి పూజ కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రగతిని వైసిపి పాతరేసిందని సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడంతో పంచాయతీలన్నీ సమస్యలతో కొట్టుమిట్టాదాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తోందని తాజాగా మురుగునీటి పారుదలపై దృష్టి పెట్టిందన్నారు. భూగర్భజలాల పెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ భారం తగ్గడమే లక్ష్యంగా 'మ్యాజిక్ డ్రెయిన్ల' ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందన్నారు. దీని ద్వారా ప్రధానంగా పల్లెల్లో డ్రెయిన్ల నుంచి వచ్చే నీరు జలవనరులను కలుషితం చేయకుండా భూమిలోనే ఇంకిపోయేలా ఈ విధానాన్ని రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్, మార్కెట్ డైరెక్టర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి , రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, దామోదర్ రెడ్డి,ఎంపిటిసి వెంకటేశ్వర్లు టీడీపీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లి జిల్లా పై అధికారిక ప్రకటన చేయాలి....

**ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి.**

**త్వరలో మంత్రివర్గ ఉప సంఘం ను కలుస్తున్న మదనపల్లి జిల్లా సాధన నేతలు....**





**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ 08**
మదనపల్లి జిల్లా సాధన కోసం గత ప్రభుత్వంలో రెండు సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసి మదనపల్లి ని జిల్లా చేయాలని రాజకీయ డిమాండ్ ను ఏర్పరిచేదిశగా ఉద్యమాలు కొనసాగాయని ఆ ఉద్యమాల ఫలితంగా ఇప్పటి కూటమి ప్రభుత్వం మదనపల్లి జిల్లా చేస్తామని హామీ ఇచ్చిందని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు తెలియజేశారు. వీరి సభాధ్యక్షులు జరిగిన ఈ సమావేశంలో మదనపల్లిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మదనపల్లి జిల్లా సాధన ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం జరిగిందని,ఈ సమావేశంలో మదనపల్లి జిల్లా కోసం పోరాటం చేసిన ఉద్యమకారులందరూ పాల్గొన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో జరుగుతున్నటువంటి మదనపల్లి జిల్లా పాడిన వస్తున్న కథనాల దృష్ట్యా.. మంత్రివర్గ ఉప సంఘం మదనపల్లి ప్రాంతంలో పర్యటన జరగని దృష్ట్యా,జిల్లాల పైన రాజంపేట రాయచోటిలో జరుగుతున్న చర్చల నేపథ్యంలోమదనపల్లి జిల్లా అంశాన్ని అధికారికంగా ప్రభుత్వం ప్రకటించాలని వీరు డిమాండ్ చేశారు. అధికారిక ప్రకటన వచ్చేంతవరకు మదనపల్లి జిల్లా సాధన ఉద్యమకారులు ప్రభుత్వ మంత్రివర్గ ఉపసంఘాన్ని కలసి నివేదిక త్వరలో అందజేస్తారని ఈ సభ్యులు తెలియజేశారు. అలాగే అక్రమంగా అప్పటి ప్రభుత్వం మదనపల్లి జిల్లా సాధన ఉద్యమకారులపై అనేక కేసులు కట్టి ఇబ్బందులకు గురి చేసిందని.. విజ్ఞతగా ఆ కేసులు ఈ ప్రభుత్వం విధిగా తొలగించాలని మదనపల్లి జిల్లా సాధన నాయకులు తెలియజేశారు.. జిల్లాలు ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో మదనపల్లి జిల్లా సాధన ఉద్యమకారులు తమ నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఈ సభ తీర్మానం చేసింది. జనసేన రాయలసీమ నాయకులు రాందాస్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం మదనపల్లి జిల్లా చేయడానికి సానుకూలంగా ఉందని అటువైపుగా ప్రక్రియ జరుగుతుందని, మదనపల్లి వాసులు తగు సూచనలు సలహాలు కూడా వినతుల రూపంలో మంత్రివర్గానికి అందించాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి జిల్లా సాధన నాయకులు యమల సుదర్శనం గారు,మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాం గారు,దారం అనిత గారు,తంబళ్లపల్లి నియోజకవర్గ నాయకులు సురేంద్ర యాదవ్,మనోహర్ రెడ్డి గారు కాంగ్రెస్ నాయకులు రెడ్డి సాహెబ్ గారు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు కృష్ణప్ప గారు, ఆటో యూనియన్ చేసిన నాయకులు రెడ్డి భాష శ్రీరాములు గార్లు,చేనేత సంఘ నాయకులు నాగరాజు గారు,స్వచ్ఛంద సంస్థ నాయకులు లలితమ్మ లక్ష్మీ,ఆనంద్ గారు,మైనార్టీ నాయకులు కరీముల్లా సార్ గారు,క్రిస్టియన్ నాయకులు క్రిస్టఫర్ గారు,ఎస్టీ నాయకులు దివాకర్ గారు, ఏఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకుడు మాధవ,మురళి గారు,మున్సిపల్ వర్కర్స్ నాయకుడు ముబారక్, బహుజన సేన నాయకులు గిన్నెలు మనోహర్ రెడ్డి,భాను ప్రకాష్,సొట్ట రెడ్డి,మావిళ్ల వెంకటేష్,నూర్ ఆలామ్..తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో బేతంచర్లలో కొండవీడు ఎక్స్ప్రెస్ కు స్టాపేజ్.

**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 8, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సోమవారంనంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక చొరవతో సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు బేతంచర్లలో కొండవీడు ఎక్ ప్రెస్ రైలుకు సెప్టెంబర్ 10వ తేదీ నుండి స్టాపేజ్ పునరుద్ధరణ చేయడం జరిగింది. కరోనా సమయంలో బేతంచెర్ల రైల్వే స్టేషన్ లో తీసివేసిన స్టాపేజ్ నీ పునరిదంచబడిందని సోమవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. రైలు నెంబర్ 17211 మచిలీపట్నం నుండి యశ్వంత్పూర్ కి వెళ్ళే రైలు బేతంచర్లలో సెప్టెంబర్ నెలలో 10వ తేదీ నుండి రాత్రి 12:34 నిమిషాల కు బేరంచర్లలో ఆగుతుందనీ, రైలు నెంబర్ 17212 యశ్వంత్పూర్ నుండి మచిలీపట్నం కు వెళ్ళే రైలు 11వ తేదీ నుండి రాత్రి 9 గంటల 19 నిముషాలకు బేతంచర్లలో ఆగుతుందని ఆమె తెలిపారు. విజయవాడ, బెంగళూరు వెళ్ళడానికి బేతంచర్లలో స్టాపేజ్ ఏర్పాటు చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని బేతంచర్ల వాసులు ఈ రైలుకు స్టాపేజ్ ని వినియోగించుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. కోవిడ్ నేపథ్యం లో రైల్వే అధికారులు అర్ధరాత్రికి బేతంచర్ల కు చేరే రైళ్లకు స్టాపేజ్ నీ తీసివేయబడిందని. ఐదు సంవత్సరాల తర్వాత మళ్ళీ ఈ రైలుకు తన అభ్యర్ధన మేరకు స్టాపేజ్ ను దక్షిణ మధ్య రైల్వే అధికారులు పునరుద్దరణ చేయడం, బేతంచర్ల వాసులు ఈ స్టాపేజ్ తో రాత్రి వేళల్లో ఇటు విజయవాడకు, అటు బెంగళూరుకు వెళ్ళడానికి సౌలభ్యంగా ఉంటుందన్నారు. బేతంచెర్ల ప్రజలు, ప్రజాసంఘాలు, వ్యాపార, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు.



## సైబర్ మోసాలపై ఖాతాదారు లకు అవగాహన అవసరం


**కెడీసీసీ బ్యాంక్ చైర్మన్**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్8 (రిపబ్లిక్ న్యూస్)**




విజయవాడ: కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీరఘురాం విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో సిబ్బందితో సైబర్ మోసాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాంకేతి కతతో పాటు నేర పద్ధతులు కూడా మారుతున్నందున ఖాతాదారులను నిరంతరం అప్రమత్తం చేయడం ప్రతి బ్యాంకు సిబ్బంది బాధ్యత అని సూచించారు. ఇటీవల ఖాతా దారుడు సైబర్ మోసం నుంచి తప్పించుకోవడంలో సహకరిం చిన ఏరియల్ మేనేజర్ ఏ. రమ్యకృష్ణ, సహాయ మేనేజర్ ప్రమీలారాణి, కౌంటర్ సిబ్బంది హిమబిందులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎన్. రంగబాబు, ఏజీఎం వాసవికుమారి, బ్రాంచి చీఫ్ మేనేజర్ జి. సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార కమిషన్ విచారణల ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రారంభించిన గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్








**విజయవాడ, రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 8:**
రాష్ట్రసమాచార కమిషన్ రెండవ అప్పీళ్లు మరియు ఫిర్యాదుల విచారణల ప్రత్యక్ష ప్రసారాన్ని ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ సోమవారం రాజ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, రాష్ట్ర సమాచార కమిషన్ విచారణల ప్రత్యక్ష ప్రసారం కమిషన్ పనితీరులో మరింత పారదర్శకంగా నిర్వహించడానికి చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ కృషిని అభినందించారు. కేంద్ర సమాచార కమిషన్ ప్రధాన సమాచార కమిషనర్ శ్రీ హీరాలాల్ సమారియా, న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ రాష్ట్ర సమన్వయకర్త మరియు శాస్త్రవేత్త-జి డాక్టర్ ఆర్.కె. పాఠక్, గవర్నర్ ఇ.ఓ. కార్యదర్శి డాక్టర్ ఎం. హరి జవహర్‌లాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర సమాచార కమిషనర్ శ్రీ ఆర్. మహబూబ్ బాషా ఈ కార్యక్రమంలో కమిషన్ కార్యాలయం నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా పాల్గొన్నారు.

## సిర్గాపూర్ పాఠశాలలో గేమ్స్ ఫెడరేషన్ కార్యక్రమం : పాల్గొన్న కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం, సిర్గాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గేమ్స్ ఫెడరేషన్ కార్యక్రమాన్ని సీఐ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, అప్పుడే పాఠశాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురాగలరని సూచించారు. విద్యార్థులను తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకే ఉందని, వారి బాధ్యత తల్లిదండ్రులకన్నా ఎక్కువని కొనియాడారు.

# ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ను కలిసిన కాంగ్రెస్ నాయకులు.



**పొన్న 08 సెప్టెంబర్( ప్రజా రిపబ్లిక్ న్యూస్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును ఆడే. గజేందర్ ఆధ్వర్యంలో సిరికొండ,గుడిహత్నూర్ మండలాల కాంగ్రెస్ నాయకులు కలిశారు. బోథ్ నియోజకవర్గంలోని సిరికొండ,గుడిహత్నూర్ మండలాల యొక్క తాజా పరిస్థితులను భారీ వర్షాలకు జరిగిన పంటనష్టం, తెగిపోయిన రోడ్లు, ఇందిరమ్మ ఇండ్ల గురించి ఆయనకు వివరించారు. మంత్రి తో భేటీ అనంతరం బోత్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే. గజేందర్ మాట్లాడుతూ ఈ నెల 11న ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఉదయం హైదరాబాద్ నుండి నేరుగా బోథ్ మండలానికి 9:30కు చేరుకొని బోథ్ మండల ఇందిరమ్మ మోడల్ ఇళ్ళు ప్రారంభిస్తారు. మరియు బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్స్ లో పలు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు పత్రాలు అందిస్తారని తరువాత సోనాల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటారని ఆడే.గజేందర్ తెలిపారు. కావున లబ్ధిదారులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రిగారి పర్యటన విజయవంతం చేయగలరని ఆయన అన్నారు. ఈ సందర్భంలో సిరికొండ మండలం సీనియర్ నాయకులు బగునూరే. మాధవ్ పటేల్, సొన్టక్కే. బాలాజీ పటేల్ ( కొల్లారి), మాజీ ఎంపిటిసి అంకత్. రవి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కరాడ్. బ్రహ్మానందం, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

### : మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం తోర్నాల్ గ్రామంలో సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా సుమారు 400 ఎకరాల పంటలు నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి వెంటనే వంట నష్టపరిహారాన్ని చెల్లించాలని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన జనార్దన్ రెడ్డి అని రైతు పంట పొలానికి వెల్లి నష్టపోయిన పంట పొలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పండరి, మాజీ సర్పంచ్ శివలింగప్ప, మాజీ ఉపసర్పంచ్ మోసిన్, దత్త రెడ్డి పటేల్, కాశీనాథ్, గుండ్రెడ్డి, మథిన్, %ణతీ% బాబు, రాహుల్, శ్రీపాల్ రెడ్డి, వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజా వాణి కి స్పందన ఏది

## పిర్యాదులు లేని ప్రజా వాణి





**బషీరాబాద్ సెప్టెంబర్ 09( ప్రజా రిపబ్లిక్ )**ప్రభుత్వ లక్ష్యం వేరు ఆచరణలో వేరుగా కని పిస్తుంది ప్రజా వాణి కార్యక్రమం. పేరుకే ప్రతి సోమవారం బషీరాబాద్ మండల కార్యాలయం లో ప్రజావాణి నిర్వహించడం జరుతునట్లు గా ఉంది. పిర్యాదులు మాత్రం లేకుండా ప్రజా వాణి కొనసాగుతుంది. బషీరాబాద్ మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యాలయం లో పిర్యాదు దారులు లేకుండా ఖాళీ కుర్చీలోతో దర్శనం ఇచ్చాయి.

## కర్ర హరి సింగ్ పరామర్శ

## మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ మండలం డి ఎన్ టి తండాకు చెందిన కర్ర హరి సింగ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారినీ పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న, నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి, వారితోపాటు రాష్ట్ర యువ నాయకులు మహా రెడ్డి రోషన్ రెడ్డి, మాజీ సర్పంచ్లు రవీందర్, హనుమంతు,నాయకులు మల్గొండ,లక్ష్మణ్ నాయక్, లక్ష్మణ్, బాబు నాయక్, రవీందర్ నాయక్, విజయ్, దస్తగిరి, తదితరులు ఉన్నారు

## ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

### ఋ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కోరినరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**మెట్టుపల్లి :సెప్టెంబర్ 8, రిపబ్లిక్ న్యూస్:-** కోరుట్ల నియోజకవర్గం మెట్టుపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం శిధిలావస్థకు చేరుకోవడంతో ఈ పాఠశాల నూతన భవన నిర్మాణానికి మూడు కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు కోరారు ఈరోజు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కను హైదరాబాద్ లో కలిసిఈ మేరకు విజ్ఞాపన పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కృష్ణారావుతో మాట్లాడుతూ సమస్య పట్ల సానుకూలంగా స్పందించారుజువ్వడి కృష్ణారావు వెంట మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం మల్లాపూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు నల్ల రాజన్నతదితరులు ఉన్నారు

# నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని అనురాధ హాస్పిటల్ పక్కన శ్రీ సంగమేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ నూతన(శ్రీ వీరభద్ర ఫిల్లింగ్ స్టేషన్) స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి మాజీ శాసనసభ్యులు ఆశీస్సులతో పున: ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు వారితోపాటు పట్లోళ్ల లోకేష్ రెడ్డి యువ నాయకులు, వరుణ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి వీరభద్ర ఫిల్లింగ్ స్టేషన్ మేనేజ్మెంట్,మరియు తదితర ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు మున్సిపల్ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు అల్లూరి. భూమన్న.







**తాంసి 08 సెప్టెంబర్( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** తాంసి మండల కేంద్రంలోని పొన్నారి గ్రామానికి చెందిన తొగరి.పోతన్న గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగిన విషయాన్ని తెలుసుకొని పోతన్న వారి కుటుంబాన్ని అల్లూరి.భూమన్న పరామర్శించడం జరిగింది. పోతన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ పోతన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు అల్లూరి. భూమన్న, డీవీఎంసీ మెంబర్ ఐండ్ల. శశికాంత్, తలమడుగు మండలం మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు గూకుంటి. క్రాంతికుమార్, సుభాష్ నగర్ మాల అధ్యక్షులు సూరం. రాహుల్, బ్రహ్మ. శ్రీనివాస్, మరియు గ్రామస్తులు దత్తు,దిలీప్, అర్జున్, సుభాష్, సతీష్, మన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ కార్యక్రమం తో జీవితకాల అభ్యాసం

### విద్యాధికారి రాములు





**బషీరాబాద్ సెప్టెంబర్ 08 (ప్రజా రిపబ్లిక్)** ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ప్రజలు అందరూ జీవిత కాలం చదువును కొనసాగించవచ్చు అని బషీరాబాద్ మండల విద్యాధికారి రాములు పేర్కొన్నారు. సోమవారం బషీరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద బోధకుల పాత్ర పై మండల్ స్థాయి మీటింగ్ ఏర్పాటు చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి. రాములు ప్రధానోపాధ్యాయులు, ఐకేపీ (వి ఓ ఏ లు) లు ఆర్పిఎస్ పాల్గొనడం జరిగింది.

# ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఏకమవ్వాలి

### రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్

### సంగారెడ్డి జిల్లాలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాను బలోపేతంచేస్తాం:అలిగే జీవన్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ లో వచ్చిన ఆయన సోమవారం ప్రెస్ మీటు మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ఆర్పీఐ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఎమ్మెల్యేలుగా నిలబెడుతుందని స్పష్టం చేశారు.నారాయణ ఖేడ్ నియోజకవర్గం నుంచి అలిగే జీవన్ను బరిలో దింపుతామని తెలిపారు. 96% ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐక్యమత్యం చాటాలన్నారు.సంగారెడ్డి జిల్లాలో ఆర్పీఐని బలోపేతం చేస్తాం:అలిగే జీవన్,జిల్లాలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాను బలోపేతం చేస్తామని నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షుడు అలిగే జీవన్ తెలిపారు. సోమవారం నారాయణ ఖేడ్ పట్టణంలో జరిగిన సమావేశంలో ఆర్పీఐ పార్టీలో చేరిన అనంతరం మాట్లాడారు. అంబేద్కర్, పూలే, పెరియార్ వంటి మహనీయులు చూపిన బాటలో నడిచి సమసమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల ఇన్చార్జ్ మేజర్ చంద్రకాంత్ పాల్గొన్నారు.

## జిల్లాలోని అన్ని గిరిజన తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లాలోని అన్ని గిరిజన తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సంగారెడ్డిజిల్లాలో పిడబ్ల్యుడి రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో, వాహనాలు వెళ్ళలేని తండాలను గుర్తించి, పిడబ్ల్యుడి రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కూడా పాల్గొన్నారు.

## సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ధర్నా





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా కేంద్రం కలెక్టర్ ఆఫీస్ ముందు దివ్యాంగులకు వెంటనే పెన్షన్ పెంచాలి ఎమ్మార్పీఎస్ మహా ధర్నా,దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా జరిగింది. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జిల్లా అధ్యక్షుడు బుచ్చేంద్ర మాట్లాడుతూ, దివ్యాంగులకు నెలకు 6 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరు వినతిపత్రం సమర్పించారు.

## ప్రజావాణిలో వచ్చిన 61 ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. మొత్తం 61 మంది సమస్యలను కలెక్టర్కు విన్నవించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.